నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
1 మే
2024
పేజీలు 12

గుంటూరు పల్నాడు





# టీడీపీలో చేరనున్న షేక్ షౌకత్

## డాక్టర్ పెమ్మసానితో సంప్రదింపులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మైనారిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్ హాజీ షేక్. షౌకత్ టిడిపిలో చేరనున్నారు. వైసిపి అరాచకాల పాలనతో విసిగిపోయిన షౌకత్ టిడిపిలోకి చేరాలని నిర్ణయించుకున్నారు. దీనిపై గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారితో సంప్రదింపులు జరిపారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మాయాబజార్ లోని షౌకత్ కార్యాలయానికి పెమ్మసాని వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షౌకత్, ఆయన కుమార్తె షేక్. షజీలా పెమ్మసాని గారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఇరువురు కలిసి ప్రస్తుత రాజకీయ స్థితిగతులపై చర్చించారు. వైసిపి విధి విధానాలపై విసిగిపోయామని, ప్రజలు కూడా వైసీపీ నాయకులకు కనీస గౌరవం ఇవ్వని నేపథ్యంలో టిడిపిలో గౌరవంగా ఉండడానికి ఇష్టపడుతున్నామని షౌకత్ ఈ సందర్భంగా వివరించారు. కాగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో నేడు జరగబోవు ప్రజాగళం యాత్ర భారీ బహిరంగ సభలో బాబు గారి చేతుల మీదుగా పార్టీలో చేరడానికి ఆహ్వానం పలికారు. కాగా ప్రజా గళం సభలో పాల్గొన్న అనంతరం షేక్ షౌకత్ తన కుమార్తె, అనుచరులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకుంటారు.

# అదనపు ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు అదనంగా అవసరమైన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్ల కేటాయింపుకు ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంకు 30 మంది అభ్యర్థులు, గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంకు 28 మంది అభ్యర్థులు, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 40 మంది అభ్యర్థులు పోటీలో ఉండటం వలన ఇక్కడ అదనంగా ఈవీఎం బ్యాలెట్ యూనిట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఈవీఎం గౌడన్ లో 684 మాత్రమే బ్యాలెట్ యూనిట్లు ఉండటంతో వీటిలో గుంటూరు పశ్చిమ శాసన సభ నియోజకవర్గంలోని 282 పోలింగ్ బూత్ లకు రిజర్వుతో కలిపి అవసరమైన 349 బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరుగుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాలో రిజర్వులో ఉన్న బ్యాలెట్ యూనిట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లాకు కేటాయించిందన్నారు. ఆ బ్యాలెట్ యూనిట్లు మంగళవారం రాత్రికి జిల్లాకు చేరుకుంటాయని, వీటికి బుధవారం బీఈఎల్ నుంచి వచ్చిన ఇంజనీర్ల ఆధ్వర్వలో ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించి, ర్యాండమైజేషన్ చేసి గుంటూరు పార్లమెంట్ నియోకవర్గం, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంకు పంపటం జరుగుతుందన్నారు. వీసీ హాల్లో సప్లమెంటరి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలోని మిగతా 2వ పేజీలో



## తేదేపా మేనిఫెస్టో...
# కళకళలాడుతోంది..

- తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు
- ఆంధ్రప్యారీస్‌లో ప్రజాగళం సభ
- పాల్గొన్న చంద్రబాబు,పెమ్మసాని,మనోహర్, ఆలపాటి
- తన ప్రసంగంతో తెనాలి ప్రజలను చైతన్యవంతం చేసిన చంద్రబాబు
- సైకో పాలన పోవడానికి ఉన్నది కొంత సమయమే
- కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సిద్ధం కండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పరిపాలన అద్భుతంగా ఉండాలంటే సంక్షేమం, అభివృద్ధి ఉంటేనే అద్భుతమని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాగళం సభను తెనాలిలోని మార్కెట్ సెంటర్ వద్ద మంగళవారం జరిగింది. హెలిప్యాడ్ లో సుల్తానాబాద్ చేరుకున్న ఆయన అక్కడ నుంచి మార్కెట్ యార్డు మీదగా చెంచుపేట వంతెన మీదగా మార్కెట్ సెంటర్ కు చేరుకున్నారు.దారి పొడవున పూలబుకేలు క్రేన్ల సహాయంతో గజమాలలతో,పెద్ద ఎత్తున మహిళలు హారతులతో స్వాగతం పలికారు.అనంతరం మార్కెట్ సెంటర్ మిగతా 2వ పేజీలో





# అదనపు ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈవీఎం గౌడన్ ను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిపించి పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన బ్యాలెట్ యూనిట్లను సంబంధిత నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటరు స్ట్రాంగ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె రాజ్యలక్ష్మి, ఈవీఎం నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటీ నోడల్ అధికారి రఘు రాజకీయపార్టీల ప్రతినిధులు బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి) , ఇండియన్ లేబర్ పార్టీ తరపున రాయపూడి జీవన్ , తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య (కార్యాలయ కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు.

# రూ.11.30 లక్షల సీజ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.11,30,500 /- ల నగదు సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 30 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,66,91,103/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

# తెదేపా మేనిఫెస్టో కళకళలాడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.పరిపాలన అద్భుతంగా ఉండాలంటే సంక్షేమం, అభివృద్ధి ఉంటేనే అద్భుతమని తెలిపారు.సైకో మేనిఫెస్టోకి,తెదేపా మేని ఫెస్టోకి తేడాను గమనించాలన్నారు.తెదేపా మేనిఫెస్టో కళకళపాడుతుందని వైసీపీ మేనిఫెస్టో వెలవెలలాడుతుందన్నారు.ఎన్నికలకు ముందు ఊరూరతిరిగి ముద్దులు పెట్టి మోసం చేశారన్నారు.ప్రజలు కూడా మురిసిపోయి మోసపోయారన్నారు. విద్వాంసంతో వైసీపీ పాలన మొదలైందని,ప్రభుత్వ దనంతో నిర్మించిన ప్రజా వేదికను సైకో ముఖ్యమంత్రి కూల్చివేశారన్నారు.రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ ను మించి ఆంద్రప్రదేశ్ కి చేయాలని రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా,పోలవరం నిర్మించి ప్రతి రైతుకు నిలిస్తే నన్ను మర్చిపోయారన్నారు.కృష్ణలో నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని పట్టిసీమను ఏడాదిలోగా పూర్తి చేసి 120 టిఎంసీ నీళ్లు తీసుకువచ్చి ముప్పై రోజుల ముందే ఖరీఫ్ పంట సాగుకు సహాయపడిన పార్టీ తెదేపా అని చెప్పారు.మనుషులంటే లెక్కలేనితనంగా ఉండే ఈ సైకోని ఓడించి శాశ్వతంగా ఇంటికి పంపే బాధ్యత మీపైనే ఉందన్నారు.రాష్ట్రం బంగారు భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్, నేను కష్టపడుతున్నామని మాకోసం కాదని మీకోసమే పని చేస్తున్నానని నేను చూడని పదవి లేదని,చేయని హోదా లేదని కేవలం ప్రజల సంతోషాల కోసమే పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఆంధ్రప్యారీస్ లో చైతన్యవంతులు ఎక్కువగా ఉన్నారని దుష్టపాలన పోవడానికి మీ తెలివిని ఉపయోగించదని కోరారు.ఈ ఎన్నికలు ఉన్న 13 రోజులు ప్రజలు తెదేపా, జనసేన, బీజేపీకి సంఘీభావం తెలిపి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమం,అభివృద్ధికి పాటు పడాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు తొందరలోనే ఉందని 13 రోజులు ఎదురుచూస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందన్నారు.బుగ్గలు గిల్లి,ముద్దులు పెట్టి మోసం చేసిన ఈ సైకోని ఇంటికి పంపే బాధ్యత మీపైనే ఉందన్నారు. సభలో ఆయన వెంట మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కూటమి పార్లమెంట్ అభ్యర్ధి పెమ్మసాని చంద్రశేఖర్,కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఉన్నారు.

# ఇంటింటా ప్రచారంలో నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 13 వ డివిజన్ సంగడిగుంట ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి పార్టీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు (1-5-24) సాయంత్రం 5 గంటలకు గుంటూరు తూర్పు నియోజకవర్గం నగర పాలక సంస్థ వద్ద గల హిమని సెంటర్ వద్ద టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు గారి భారీ బహిరంగ సభ జరగుంతుంది. అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు గుంటూరు తూర్పు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకొనే మహత్తర కార్యక్రమం ప్రజా గళం చంద్రబాబు గారి సభను విజవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు తాడిబోయిన బుజ్జి, ఖరీముల్లా, చల్లా ఆంజనేయ ప్రసాద్, మొహమ్మద్ ఖాసీం, ముస్తఫా, వెంకటేష్, బత్తుల లక్ష్మణ్, మీరా, జనసేన నాయకులు పసుపులేటి నరేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా గళం విజయవంతం చేద్దాం

- టీడీపీ కార్యకర్తలతో డాక్టర్ పెమ్మసాని
- కార్యకర్తల్లో కనిపిస్తున్న ఉత్సాహం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సఫలీకృతమయ్యే సమయం ఆసన్నం అయింది. నేడు జరగబోయే చంద్రబాబు ప్రజా గళం యాత్ర, భారీ బహిరంగ సభను సమిష్టిగా నడిపించి విజయవంతం చేద్దాం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టిడిపి గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ ప్రజా గళం యాత్ర నిర్వహణకు అబ్జర్వర్ గా విచ్చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కి ఆహ్వానం పలికారు. నాలుగున్నరేళ్ళుగా కార్యకర్తలు, నాయకులు పడుతున్న అవమానాలకు, వేధింపులకు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. మరో 10 రోజులు అందరూ ఏకతాటిపైకి వచ్చి పనిచేస్తే ఈ అరాచక పాలనకు వీడ్కోలు పలకడం కష్టమేమీ కాదన్నారు. పార్టీలో నిజంగా కష్టపడ్డ కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుందని, ఎవరు కష్టపడుతున్నారో, ఎవరు దూరంగా ఉంటున్నారో తెలుసుకోవడం కష్టమైన పని ఏమి కాదని చెప్పారు. అలాగే హాజీ షేక్ షౌకత్ గురించి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా టిడిపి పార్టీలో చేరబోతున్నారని పెమ్మసాని తెలిపారు. నేడు బాబు గారు పాల్గొనబోయే ప్రజాగళం భారీ బహిరంగ సభలో ఆయన బాబు గారి చేతుల మీదుగా టీడీపీ కండువా కప్పుకుంటారని వివరించారు. అలాగే దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ నేడు జరగబోయే ప్రజా గళం యాత్రకు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు విరివిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమాల నుంచే ప్రజల్లో అత్యంత ప్రాముఖ్యతను సంపాదించుకున్న నాయకులు పెమ్మసాని అని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్న రాజధాని ప్రాంతానికి పార్లమెంట్ అభ్యర్థిగా రావడం సాధారణ విషయం కాదని, అలాంటి వ్యక్తిని బాబు గారు ఏరి కోరి ఎన్నిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తుని చిట్టిబాబు, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, కార్పొరేటర్ పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ఎన్నికల లకు సంబంధించి కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ (%ఖుఝఖుఅ ఖుశ్రీఖుఅ%), భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్ధార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొచ్చినట్లు చెప్పారు. మ్యానిఫెస్టో అమలుకు కేంద్రం సహకారం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు.“ పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచారు. ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారు. వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు మళ్లించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, విధ్వంస పాలనను సాగనంపేందుకు కూటమి ముందుకొచ్చింది” అని పవన్ తెలిపారు.

**ఎన్డీయే హామీల్లో ముఖ్యాంశాలివే..**

**సూపర్ సిక్స్..**

యువతకు 20 లక్షల ఉద్యోగాలు / నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి

స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000

ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం

ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు)

ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**సూపర్ సిక్స్ 2.0 / షణ్ముఖ వ్యూహం**

ఇంటింటికీ రక్షిత తాగునీరు: ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్

పూర్ టు రిచ్ : పేదలను సంపన్నులను చేసే దిశగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్ (24) పథకాలు

రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి ప్రజల నైపుణ్యతా స్థాయిని పెంచడం

సౌభాగ్యపథం : చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ

రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచడానికి పటిష్టమైన చర్యలు

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధి

మెగా డీఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండర్

ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్ల ఏర్పాటు

అత్యధిక ఉద్యోగ కల్పన చేసే ఎంఎస్ఎంఈ సెక్టారు ప్రోత్సాహకాలు

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తాం

క్రీడలు: ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధిపరిచి రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తాం

డిజిటల్ లైబ్రరీలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావడం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన

%చీణూ% ప్రభుత్వం తెచ్చిన 10 శాతం %జుఔ% రిజర్వేషన్లను అమలు చేస్తాం. ప్రతి ఐదేళ్లకోసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తాం.

సామాజిక భద్రత పింఛన్లు పెంపు

రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంపు (ఏప్రిల్ 2024 నుంచి అమలు)

దివ్యాంగుల పింఛన్ రూ.6,000 పెంచుతాం.

పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్

కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛన్

బీసీ డిక్లరేషన్

బీసీలకు 50 ఏళ్లకే నెలకు రూ.4 వేల పెన్షన్

బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం.

బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34% రిజర్వేషన్

చట్ట సభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం.

తక్కువ జనాభాతో, ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేషన్ల ద్వారా రాజకీయ భాగస్వామ్యం

బీసీల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తాం. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు

స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు వ్యయం చేస్తాం. రూ.5000 కోట్లతో ‘ఆదరణ’ పథకం పునరుద్ధరిస్తాం.

శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం

చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయంబర్స్ చేస్తాం. పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్

నాయీ బ్రాహ్మణులు: దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేలు గౌరవ వేతనం. షాపులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్

గీత కార్మికులు : మద్యం షాపుల్లో 10% కేటాయింపు

వడ్డెర : క్వారీల్లో 15% రిజర్వేషన్.. రాయల్టీ, సీనరీ ఛార్జీల్లో మినహాయింపు

రజక : దోబీఘాట్ల నిర్మాణాలకు ప్రోత్సాహం, విద్యుత్ ఛార్జీల రాయితీ

మత్స్యకారులు: సముద్రంలో వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేలు ఆర్థిక సాయం. జీవో 217 రద్దు చేస్తాం. బోట్ల మరమ్మతులు, ఆధునిక కమ్యూనికేషన్‌కు ఆర్థిక సాయం.

స్వర్ణకారుల అభివృద్ధికి కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు

మహిళా సంక్షేమం

స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంపు

ప్రత్యేక పథకం ద్వారా పీ4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చర్యలు

అంగన్వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లిస్తాం. ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు

ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన

విద్యార్థినులకు ‘కలలకు రెక్కలు’ పథకం ద్వారా రుణాలు.

పండుగ కానుకలు, పెళ్లి కానుకలు పునరుద్ధరణ

ఉద్యోగులు, పింఛనుదారులు

సీపీఎస్/జీపీఎస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తాం,

# డా. పెమ్మసాని చంద్రశేఖర్ కు మద్దతుగా నామినేషన్ ఉపసంహరణ



పెదకాకాని మేజర్ న్యూస్ : ఎన్.డి.ఏ. కూటమి అభ్యర్థి డా? పెమ్మసాని చంద్రశేఖర్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గుంటూరు పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషను వేసిన బోయపాటి వెంకటరమణ తన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలిపారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రానున్న నియోజకవ ర్గాల పునర్విభజనలో పూర్వ పెదకాకాని నియోజక వర్గాన్ని తిరిగి పునరుద్ధరించా లనే డిమాండ్ తో అన్ని రాజకీయ పక్షాల దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకువెళ్ళేం దుకు గుంటూరు లోక్ సభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని ప్రస్తుత రాజకీ యాలలో ఆదర్శభావా లతో ఉన్నత విలువలు కలిగిన డా౹౹ పెమ్మసాని చంద్రశేఖర్ వంటి నాయకుల అవస రం సమాజా నికి ఎంతో ఉందని పుట్టిన గడ్డను అభివృద్ధి చేయాలని ముందుకు వచ్చిన ఆయనకు మద్దతుగా నామినేషన్ ఉపసంహరిం చుకోవడం జరిగిందని తెలిపారు . పెమ్మసాని వంటి నాయకులకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ సందర్భముగా గుంటూరులోని ఆయన కార్యాలయములో డా౹౹ చంద్రశేఖర్ ని వ్యక్తిగతంగా కలిసి భవిష్యత్తులో పెదకాకాని నియోజకవర్గం ఏర్పాటు ఆవశ్యకతను వివరిం చడం జరిగిందన్నారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతం అభివృద్ధి చేయ డంలో తనవంతు కృషి చేస్తానని తెలియజేశా రన్నారు త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని, ప్రజలకు ఉపయోగ పడే గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డా? పెమ్మసాని చంద్రశేఖర్ కు అందరూ అండగా నిలవాలని రాష్ట్రములోని రాక్షసపాలనను అంత మొందించడంలో ప్రతిఒక్కరూ ఓటు ఆయుధాన్ని సమర్ధవంతంగా ఉపయోగించాలని కోరారు . అదేవిధంగా గుంటూరు పార్లమెంట్ పరిధిలోని కూటమి అభ్యర్థులైన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, తెనాలి శ్రావణ్ కుమార్, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, బి. రామాంజనేయులు, మహమ్మద్ నసీర్, గల్లా మాధవి లకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీలతో గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు

# మంగళగిరిని గోల్డెన్ హబ్ గా తయారుచేస్తాం





మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : 2014-2019 మధ్య చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్లే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని, గడిచిన ఐదేళ్లుగా వ్యాపారాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేనేత వ్యాపారులు, స్వర్ణకారులు శ్రీమతి నారా బ్రాహ్మణి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి మంగళగిరిలోని పలు కాలనీల్లో పర్యటించారు. షరాఫ్ బజార్ లో బంగారు షాపులు, ఆభరణాల తయారీ యూనిట్ ను పరిశీలించారు. వ్యాపారాలు సాగు తున్న తీరు, బంగారం తయారీ విధానం గురించి షాపుల యజమా నులను అడిగి తెలుసుకున్నారు. ఓ జ్యువలరీ షాపులో స్వయంగా జుమ్కీలు కొనుగోలు చేశారు. లోకేష్ ని గెలిపించడం ద్వారా మంగళగి రిని గోల్డెన్ హబ్ గా తయారు చేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.

**చేనేత కేరాఫ్ మంగళగిరి**

మంగళగిరిలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేం దుకు నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బ్రాహ్మణి అన్నారు. పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం మంగళగిరి పట్టు చీరలను కొనుగోలు చేశారు. ఎన్నికల తర్వాత లోకేష్ తో కలిసి మంగళగిరిలో పర్యట స్తానని చెప్పారు.

**పచ్చళ్ల తయారీ కేంద్రం పరిశీలన**

మంగళగిరి పట్టణంలో విజయ పచ్చళ్ల తయారీ కేంద్రాన్ని నారా బ్రాహ్మణి పరిశీలించారు. వర్కర్లతో కలిసి ఆవకాయ పచ్చడిని కలిపారు. నిర్వాహ కులు తయారు చేసిన కొత్త ఆవకాయ పచ్చడిని రుచి చూశారు. పచ్చడి తింటుంటే చిన్నప్పుడు అమ్మ పెట్టిన ఆవకాయ గుర్తొస్తోందన్నారు. చిరు వ్యాపారులు తమ కాళ్లపై తాము నిలబడి ఉపాధి పొందేలా అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. అనంతరం చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు. చెరకు రసం తాగారు. తనకు సొంతిల్లు లేదని , లోకేష్ కి చెప్పి ఇప్పించాలని ఆ మహిళ కోరగా, తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఇంకా పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురళీకృష్ణ మహానటుడు.. నమ్మి మోసపోవద్దు - ధూళిపాళ్ల



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సత్తెనపల్లిలో షాడో మంత్రిగా చేసిన అక్రమాలు కోకోల్ల లని వాటి చిట్టా విప్పితే చాలానే ఉంటుందని ఇక్కడ అమాయకుడిలా నటిస్తు న్నాడని నమ్మి మోసపో వద్దని తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక వీరయ్య చౌదరి కళ్యాణ మండపం నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబటి మురళీ నిజస్వరూపం పొన్నూరు ప్రజలకు తెలియాలని,సత్తెనపల్లిలో సాగించిన అవినీతి దందాలు సాగించిన మాట వాస్తవం కాదా.. అని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ కాంట్రాక్టులు, మున్సిపల్ పనుల్లో అవినీతికి పాల్పడింది నిజం కాదా అని ఆయన నిలదీశారు. సత్తెనపల్లిలో అన్న అంబటి రాంబాబు అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాజ్యాంగేతర శక్తిగా మారిన అంబటి మురళి.. సత్తెనపల్లిలో ప్రభుత్వ ఆస్తులు, కాంప్లెక్సులు, దుకాణాలపై అనధికారిక పెత్తనం సాగించిన మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. అధికా రులపై పెత్తనం సాగించి వారిని తనకు నచ్చినట్లు ఆడించాడన్నారు. చివరికి కరోనా క్వారంటైన్ సెంటర్లపైనా కాసుల వేట సాగించిన చరిత్ర అంబటి మురళీదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పనులు, టెండర్లు అంబటి గుప్పెట్లోనే సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరిగే పనులకు సంబంధించిన టెండర్లు తన సొంత మనుషులు తప్ప ఇతరులు టెండర్లు వేయడానికి వీల్లేని పరిస్థితులు కల్పించలేదా అని ధూళిపాళ్ళ నరేంద్ర ప్రశ్నించారు. మున్సిపల్ పనులతో పాటు సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రిలో పారిశుద్ధ్య కాంట్రాక్టు కూడా స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన తన సొంత మనుషులకు ఇప్పించుకున్నది నిజం కాదా..? అని నిలదీశారు. పట్టణంలోని వావిలాల కాంప్లెక్స్ కు సంబందించి కొన్ని గదులకు సింగిల్ పాటదారులనే అనుమతించి, వారికే కట్టబెట్టలేదా అని ప్రశ్నించారు.సత్తెనపల్లి నియోజకవర్గానికి ఏ అధికారి కొత్తగా వచ్చినా అంబటి రాంబాబు కంటే ముందు అంబటి మురళిని ప్రసన్నం చేసుకోవాలనే పరిస్థితులను సృష్టించిన ఘనుడు అంబటి మురళీ. అక్కడ ఎవరికి ఏ పోస్టింగ్ రావాలనేది డిసైడ్ చేసేది అంబటి మురళీనే అని ఆయన పేర్కొన్నారు. సత్తెన పల్లి వచ్చిన ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు పోస్టింగ్ వచ్చిన వెంటనే మురళీని ప్రసన్నం చేసుకున్నారో లేదో వారికి ఉత్తమ అధికారులుగా అవార్డులు కూడా ఇచ్చారు. మురళీ చెప్పినట్లు చేస్తే చాలు.. అవార్డులు, రివార్డులు, ప్రమోషన్లు, కావాల్సిన చోట పోస్టింగులు వచ్చేస్తాయని ఆయన అన్నారు. పొన్నూరు లో జరిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డి సభ తీరు కూటమి విజయానికి సంకేతం అని ఆయన పేర్కొన్నారు. ఒక్క మాట కూడా నాపై మాట్లాడకపోవటం నా నిజాయితీకి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కూటమి అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. జగన్ సంక్షేమ అంతా బూటకమని, కరెంటు చార్జీలు ఏడుసార్లు పెంచడంతోపాటు కరెంటు బిల్లుల పేరిట పథకాలు ఎత్తివేయడం ద్వారా పేదలకు అన్యాయం చేస్తున్నారని, వైకాపా ప్రభుత్వంలో పేద లకు అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు .రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమికి విజయం చేకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని అద్భుతమైన ఫలితాలు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పటాన్ అహ్మద్ ఖాన్, పటాన్ ఫిరోజ్ ,బండ్లమూడి బాబురావు, తోటకూర నరేష్ ఆకుల సాంబశివరావు, అలపర్తి చంద్రమోహన్ ఎద్దు సోంబాబు మాదాల వెంకటేశ్వ రరావు షేక్ బాజీ సాహెబ్, తెదేపా జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## Format C-1

**Name and address of candidate:BollaBrahmanaidu, S/o Hanumaiahaged 68 years, resident of Door No. 3-29-1, Velpuru village, Savalyapuram Mandal, Palnadu district, A.P.,**

**Name of political party:YuvajanaSramikaRythu Congress Party**

**Name of Election : General Assembly Election for A.P.State**

***Name of Constituency: 99- Vinukonda Assembly Constituency**

I, BollaBrahmanaidu, a candidate for theabovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Judicial 1st class Magistrate Court: Tuni | C.C.No: 382/2015 | Charge Sheet filed and it is under trial | U/S 6 and Rule 4 (1) and 6, Sec 6 Rule 3(1) (a), Sec 112, Rule 103, R/W Sec 2(1) and sec 92 of Factories Act 1948 This case is filed against the accused carrying on the manufacturing processes in the factory without obtaining valid license from the inspector of factories kakinada1 and the premises is taken into use by carrying on the manufacturing processes without obtaining plans, permission in writing approving the plans |
| 2. | Principal Junior Civil Judge Court Gudiwada | C.C.No: 511/2014 | Charge Sheet filed and it is under trial | U/s 21 (i) (iv)(b) 31 and 56, 41 and rule 61E, and sec 83 and rule 87 and sec 92of Factories Act 1948. This case is filed against the accused failed weld mesh guard to the v belt drive of IBT, separator and failed to get the examination of NH3 receiver tested by a competent person and produce certificate and failed to provide NH3 canister mask and self-contained breathing apparatus to the NH3 compressor operator and failed to maintain leave with wages to all the workers |
| 3. | Judicial First Class Magistrate Vinukonda | Cr. No. 65/2024 | Crime Stage | U/S 188 and 504 of I.P.C. This case is filed against the accused basing on the News clipping in Eenadu daily newspaper - content against Modal Code of Conduct |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court& date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | | Maximum Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | Judicial 1st Class Magistrate, Prathipadu | In STC 5/2015 | Sec.6, R.4(1) and (6), R.3(1)(a), Sec.112 and R.103, R/w Sec.2(1) punishable U/s. 92 of Factories Act. | Sentenced to pay fine of Rs. 5,000/- on 18.12.2020 and it is paid |

# మిర్చి వ్యాపారస్తులు వైసీపీకి అండగా ఉండాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మిర్చి వ్యాపారస్తులు అందరూ వైసీపీకి అండగా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గ%శీ% వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ కోరారు. మంగళవారం గుంటూరు శివారు అంకిరెడ్డిపాలెం గ్రామ పరిధిలో గల, వి ఆర్ కె గార్డెన్స్ నందు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య అధ్యక్షతన గుంటూరు మిర్చి యార్డు వ్యాపారస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ హాజరైనారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, జి డి సి సి బ్యాంకు చైర్మన్ సీతారామాంజనేయులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, విడుదల రజినీ, గుంటూరు తూర్పు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, నూరి ఫాతిమా, గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల చిన్న రాజనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇంద్ర మరియు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీవారి కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. వేదపండితులు నారాయణం ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. మర్రెడ్డి రామకృష్ణారెడ్డి మృదుల దంపతులచే వివిధ రకాల పుష్పాలతో పుష్పయాగం నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తులకు అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆవుల అచ్యుతరామయ్య, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని శక్తులు ఏకమైన గెలుపు వైసిపిదే



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఎన్ని శక్తులు ఏకమైన తప్పకుండా రాజకీయ కురుక్షేత్రంలో గెలుపు వైసిపి కే దక్కుతుందని తుళ్లూరు గ్రామ వైసిపి అధ్యక్షుడు ఆలోకం సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తుళ్లూరు దళితవాడలో వైసిపి తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరిగి వైసిపి గత ఐదు సంవత్సరాలు పేదలకు, దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు అందజేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైసిపి పాలనలో న్యాయం జరిగిందని గుర్తు చేశారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి సుచరిత తో పాటు ఎంపీ అభ్యర్థిగా కిలారి.రోశయ్య కూడా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పేదల పక్షాన జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఎవరు ఎన్ని కుయక్తులు పన్నిన అంతిమ విజయం వైసిపిదే నని, సురేష్ ధీమా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి బుర్ర వెంకట శివారెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నేతలు బత్తుల కిషోర్, నాయుడు నాగేశ్వరరావు, గుమ్మడిదల సాంబయ్య డాక్టర్ కంతేటి .అశోక్, నేలపాటి . నాగేంద్ర ,తదితర వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ఏ రంగంలోనైనా రాణించగల సత్తా మహిళలకు ఉందని నారా బ్రాహ్మణి అన్నారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలో గల జంపాల కళ్యాణ మండపంలో మంగళవారం శ్రీ శక్తి డ్వాక్రా మహిళలతో సమావేశం అయ్యారు. డ్వాక్రా మహిళలు బ్రాహ్మణిపై పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావంతోనే అన్న ఎన్టీఆర్ మహిళా సాధికారతకు బాటలు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే రాజకీయాల్లో మహిళలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు కల్పించారు అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబునాయుడు మహిళల ఆర్థిక స్వా లంబనకు కృషి చేశారని బ్రాహ్మణి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఉద్యోగాలు. లో కళాశాల లోయువత.కు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని అన్నారు. డ్వాక్రా సంఘాలను నెలకొల్పి వారి జీవితాల్లో వెలుగు నింపారని బ్రాహ్మణి తెలిపారు. దీపం పథకంతో 65 లక్షల గ్యాస్ కనెక్షన్ ఇచ్చార అన్నా రు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మంగళగిరి నియోజకవర్గానికి నారా లోకేష్ 29 సంక్షేమ సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు నారా లోకేష్. అమలు చేస్తున్నారని అదే మీరు జరగబోయే ఎన్నికల్లో నారా లోకేష్‌ను భారీ మెజార్టీతో ఎన్నుకుంటే, ఎమ్మెల్యే అయితే ఇంకెన్ని చేస్తారో నని ప్రజలు ఆలోచించాలి అన్నారు. లోకేష్ మనసుకు దగ్గర అయిన పథకం శ్రీ శక్తి పథకం అన్నారు. ఈ పథకాన్ని ఒక మంగళగిరిలోనే కాకుండా ఇతర నియోజకవర్గాల్లో ను అమలు చేయాలని నారా లోకేష్ భావిస్తున్నారని బ్రాహ్మణి తెలిపారు. పెళ్లి కానుకలు ఎన్టీఆర్ సంజీవిని వంటి 29 పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమెరికా వెళ్లేందుకు నారా లోకేష్ . ఎంతో సహకారాన్ని ప్రోత్సాహం ను అందజేశారని ఆ ప్రోత్సాహం మరువలేనిదని బ్రాహ్మణి తెలిపారు. చదువు నిమిత్తం రెండుసార్లు అమెరికా వెళ్లాలంటే అందుకు లోకేష్ ప్రోత్సాహమే కారణమని అన్నారు .నన్ను ప్రోత్సహించినట్లే మంగళగిరి నియోజకవ ర్గంలోని ప్రతి మహిళ వారి స్వతహాగా సొంత కాళ్లపై నిలబడాలని లోకేష్ కోరుకుంటున్నారని అన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా టైలరింగ్ నేర్చు కుని ఉపాధి పొందినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు .టిడిపి, బిజెపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక మహిళల ఆర్థిక స్వాలం బనకు మరెన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు నారా. బ్రాహ్మణితో తమ జీవన స్థితి గతులను గురించి వివరించారు. డ్వాక్రా రుణాలు సరిగా అందడం లేదని నిత్యవసర ధరలు పెంచారని తెలిపారు . శ్రీ శక్తి ద్వారా కుట్టే శిక్షణ తీసుకున్న పలువురు ఉపాధి అవకాశాలు పొందు తున్నామని ఈ సందర్భంగా బ్రాహ్మణికి తెలి పారు. మన ప్రభుత్వం వచ్చాక మంగళగిరి లో చిన్న తరహా కుటీర పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించమని కోరారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా మార్చేందుకు లోకేష్ పలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని చెప్పారు .మహిళలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని నారా బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసం నేని శ్రీ అనిత, ఆరుద్ర భూలక్ష్మి, ఉన్న 0 ఝాన్సీ రాణి కోనేరు దుర్గారాణి, గూడూరు శోభారాణి, గూడూరు హైమావతి, పి. దివ్య, ఎం వి ఎల్ సుజాత వైష్ణవి, గూడూరు వెంకటరావు దేవేంద్ర, పసుపులేటి శ్రీనివాసరావు, పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, కొండపనేని చటర్జీ , కొరిటాల సురేష్, వ ల్లూరు నరసింహారావు, నిమ్మగడ్డ నాని పోసాని వెంకట అప్పారావు. గణేష్, శీను ,గద్దె వాసు మండల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు డ్వాక్రా గ్రూపు సభ్యులు, శ్రీ శక్తి మహిళలు,. తదితరులు పాల్గొన్నారు.

# పసుపు కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా కార్మికులతోనారా బ్రాహ్మణి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచార భాగంలో నారా బ్రాహ్మణి మంగళవారం దుగ్గిరాల మండలంలోని రైలు పేటలో గల దేవేందర్ పసుపు కర్మాగారంలో పనిచేస్తున్న మహిళ కార్మికులతో సమావేశమయ్యారు. పసుపు తయారీ యంత్రాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసుపు. నాణ్యత వివరాలు పసుపు యంత్రాలు పసుపు ధరలు కూలీ ల ధర ,సమయం తమ జీవన స్థితిగతులను ముఠా మహిళలతో మాట మంచి మాట్లాడారు . ఆ తదుపరి ప్రముఖ పసుపు వ్యాపారస్తులు వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు వెంకటరావు పసుపు తయారీ గురించి ధరలు పాలిష్ ఎగుమతులు దిగుమతులు అమ్మ కాలు నాణ్యత, పసుపు యంత్రాలను గురించి నారాబ్రాహ్మణ ఎనికి వివరించారు. ఈ కార్యక్రమం లో పసుపు వ్యాపారస్తులు దేవేంద్ర, ముఠా కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి - తాడికొండలో బిజెపి ప్రచారం



తాడికొండ, మేజర్ న్యూస్ : తాడికొండ నియోజకవర్గం కేంద్రమైన తాడికొండ గ్రామంలో 13వ వార్డు నార్త్ స్కూల్ ప్రాంతములో ఎన్డీఏ కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు కొరకు బిజెపి తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య బిజెపి కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. తదనం తరం విలేకరులతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ఊరూరా తిరుగుతూ మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత పది సార్లు కరెంటు చార్జీలు బాదుడుతో ప్రజలపై 75 వేల కోట్ల భారం పెట్టిన ఘనుడు అయినా ఈ రాష్ట్రంలో కరెంటు కోతలు పెట్టి ప్రజలను అవస్థలు పాలు చేస్తున్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో 15 వేల కోట్ల అవినీతికి స్కెచ్ వేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము తన బినామీ యులైన. శిరిడి సాయి, ఇండోసోల్ కంపెనీలకు వేలాది ఎకరాలు దారబోసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక వాటిని నిర్వీర్యం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి పథకాల నిధులను ప్రక్కదారి మళ్లించి ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆర్థిక మూలాలను ధ్వంసం చేసిన ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సరిపుడి సాంబశివరావు గుంటూరు జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు షేక్ బిలాల్ గుంటూరు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కోట సాంబశివరావు గుంటూరు జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆరుద్ర గోపి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ కలిసిన వైకాపా నాయకులు



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి పొన్నూరు ప్రచారంలో భాగంగా పట్టణానికి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద పలువురు వైకాపా నాయకులు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను కలిసిన వారిలో ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు షేక్ షఫాయతుల్లా, ఎస్సీ సెల్ అధ్యక్షులు దక్కుమల్ల రవి ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్, షేక్ చాంద్ బాషా తదితరులు ఉన్నారు. సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వైకాపా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ గెలుపుకు తమ వంతు కృషి చేయాలని వారిని కోరారు. పార్టీ పటిష్టత కు పాటు పడిన నాయకులు పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఆయన కోరారు.

# కూటమి అభ్యర్థుల గెలుపు చారిత్రక అవసరం



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలపడం కోసం బిజెపి జనసేన తెలుగుదేశం కూటమిగా ఏర్పడి ముందుకు సాగుతున్నాయని కూటమి అభ్యర్థుల గెలుపు చారిత్రక అవసరమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు మంగళవారం పొన్నూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నంబూరు వెనిగండ్ల గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచార కార్నర్ సమావేశాల లో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను గెలిపించుకోవాలని సూచించారు సమావేశంలో ప్రజలు తమ ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు నంబూరు గ్రామంలోని మహమ్మద్ రఫత్ కాలనీ, SC అంబేద్కర్ నగర్, BC ఏరియా, విజయ భాస్కర్ నగర్, OC రెడ్డి ఏరియా, ముస్లిం ఏరియాలలోని ప్రజానికం మాట్లాడుతూ గ్రామం లో ప్రజలు జీవనోదారమైన పంటలకు నీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని రేవేంద్రపాడు దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి మా పంట పొలాల నీరు అందించాలని గ్రామం చివర మురుగునీరుపో వుకాల్వ పై వున్న వంతెన శిథిల వ్యవస్థలో ఉన్నది ఆ వంతెన తొలిగించి వున్న నూతన వంతెన నిర్మించాలని గ్రామం రైతులు పొలాలకు వెళ్ళు డొంకలు సరిచేసి వాటిపై రోడ్డు వేయాలని గ్రామంలో కొన్ని పంట కాల్వలు ఆక్రమణ గురి అయున్నాయి అని ఆ కాల్వలు సర్వే చేయుంచి పంట కాల్వలు అభివృద్ధి చేయాలిని గ్రామం అనుకున్ని వున్న గుంటూరు ఛానల్ శిథిల వ్యవస్థలో ఉంది నీరు అక్కడక్కడా గ్రామంలోనికి ప్రవేశిస్తుంది అని గుంటూరు ఛానల్ ను ఆధునికరణ చేయాలని గ్రామంలో వున్న రఫత్ కాలనీ, అంబెడ్కర్ నాగ, విజయభాస్కర్ నగర్ ఏరియాలో వున్న కమ్యూనిటీ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలిని గ్రామంలో రజక, ముస్లిం, అంబేద్కర్ నగర్ లో వున్న కమ్యూనిటీ స్థలాల కళ్యాణ మండపాలు నిర్మించా లని గ్రామంలోప్రజలులకు రక్షిత మంచినీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని వాటర్ స్కీమ్ ను ఆధునికరణ చేసి గ్రామం ప్రజలకు మంచి నీరు అందించాలని గ్రామం లోని మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి జీవన భృతి కల్పించాలని విజయభాస్కర్ నగర్ ఏరియా నుంచి %ూజ% మాదిగ పల్లె స్మశానం నకు వెళ్ళు రహదారి లో వున్న ప్రభుత్వం చెరువు నీరు బయట పోవుమార్గమును తూములతో మూసివేసి చెరువు ఆక్రమించిన సుభాగ్ర హౌషింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పై చర్యలు తీసుకుని చెరువు ఆక్రమణ నుంచి కాపాడాలని గ్రామంలో వున్న మురుగు నీరు బయటపోవుటకు CC కాల్వలు నిర్మించాలిని గత ప్రభుత్వం హయాంలో అంబేద్కర్ నగర్ ఏరియాలో వున్న స్కూల్ ఈ ప్రభుత్వం హయాంలో మూసి వేశారని దానిని మరల ప్రారంభించాలిని ఊరిలో వున్న ముస్లిం స్మశానం చుట్టూ ప్రహరీ గోడ, మరియు మురుగునీరు భయటకు పోవుటకు %జజ% కాల్వలు నిర్మిం చాలని దాంగే నగర్ ఏరియాకు చెందిన స్మశానం వెళ్ళు రహదారి అక్రమంలో ఉన్నది దానిని సరిచేసి రహదారి ఇవ్వవలిసిందిగా గ్రామంలో గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రభుత్వం ఇల్లుకు ఇంతవరకు బిల్లు ఇవ్వలేదు వాటికీ బిల్లు ఇప్పించాలని గ్రామంలో గత ప్రభుత్వం లో ఇచ్చిన పింఛన్లు, రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత కొంతమందికీ కొన్ని కారణాలు వల్లన తీసివేసిన పింఛన్లు, రేషన్ కార్డులు మరల ఇప్పించవలిసిందిగా గ్రామంలో వున్న నిరుపేదలకు అర్హత కల్గినవారికి ఇల్లు స్థలాలు ఇప్పించాలి అని సొంత స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కోరారుఈ సమస్యలపై సానుకూల ంగా స్పందించిన పొన్నూరు నియోజక వర్గం జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమా మహేశ్వరరావు అధికారంలోకి రాగానే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆ ఏరియా ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురలీకృష్ణ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వీరేళ్ళ వెంకటేశ్వరరావు మరియి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ మండలం, గ్రామం పార్టీ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెదకాకాని మండలం లోని వెనిగండ్ల గ్రామానికి చెందిన పలు వైకాపా పార్టీ నాయకులు పంచాయతీ వార్డు నెంబర్ బుల్లా ఏసుమ్మ ప్రేమ్ సాగర్ బుల్లా వెంకయ్య శేఖర్ బాబు ఆనంద్ లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పొన్నూరు నియెజికవర్గ తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరటం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ శక్తివంతంగా గుం టూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ ల ఉమ్మడి పెమ్మసాని చంద్రశేఖర్ ను పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విజయం కోసం కృషి చేస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల పార్టీ నాయకులు వెనిగండ్ల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# క్రీడలతో మానసిక ఉత్తేజం బి.వి ప్రసాదరావు




పెదకాకాని మేజర్ న్యూస్ : క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని కలిగిస్తాయనీ, మనో వేగాన్ని నియంత్రించే శక్తి క్రీడలకు ఉంటుందని ఇండియన్ వాలీబాల్ మాజీ చీఫ్ కోచ్ బీ.వి.ప్రసాదరావు అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిం చిన క్రీడా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్ కళాశాల నందు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు అయన పురస్కారాలు, ప్రశంస పత్రాలను అందిం చారు. కళాశాల నుండి జె.ఎన్.టి.యూ. కాకినాడ స్పోర్ట్స్ టోర్నమెంట్ జట్లకు ఎంపిక కాబడ్డ విద్యార్థులను ఆయన అభినందించారు. ముఖ్య అతిధి బి.వి.ప్రసాదరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక శారీరక ధృడత్వం ఏర్పడుతుందని అన్నారు. మనలోని చెడును బమటకు పంపి మంచిని పెంచేలా క్రీడలు మనల్ని నియంత్రిస్తాయని తెలిపారు. క్రీడలకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు శారీరక ఆకృతికి కోల్పోతున్నారని అన్నారు. క్రీడలు మానసిక సంతోషం కోసం ఆడాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాఎం వై. మల్లికార్జునరెడ్డి మాట్లడుతూ క్రీడలు చదువులో భాగమనీ, క్రీడలను విద్యా ర్థులకు తప్పనిసరి అని తెలిపారు. క్రీడలలో విజేతలుగా నిలచిన విద్యార్థులను అభినందిచారు. ఈ కార్యక్రములో అకడమిక్స్ డీన్ డా కె. గిరిబాబు, డీన్ డాఎం కె. సత్యన్నారాయణ, అడ్మిన్ డీన్ డా ఎన్. కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్స్ డా ఎన్. అరుణ్ కుమార్, డా ఎమ్.గిరిధర్, వ్యాయా మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ లో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లింపుకు జగన్ హామీ



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు ప్రచారం పర్యటనలో భాగంగా విచ్చేసిన గౌరవ ముఖ్యమం త్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పొన్నూరు పట్టణంలో జరిగినటువంటి రోడ్డు వెడల్పు లో భాగంగా నష్టపోయిన భూ యజమానులకు ఇప్పటివరకు సరైన న్యాయం జరగలేదని, అదేవిధంగా 22%ఖ1ష% గవర్నమెంట్ వారు లాక్ చేసినటువంటి దానిని తొలగించి భూ యజమానులకు న్యాయం చేయగలరనిపొన్నూరు పట్టణ ఆర్యవైశ్య నాయకులు, వీరాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నాగసూరి ప్రతాప్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. దానికి ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తానని నాగసూరి ప్రతాప్ కు హామీ ఇవ్వడం జరిగింది. వీరితో పాటు పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కూడా పాల్గొనడం జరిగింది.

# సైకిల్ గుర్తుకి ఓటు వేయాలి : బూర్ల



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్డీఏ కూటమి బలపరిచిన ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన గుంటూరు శివారు పెద్ద పలకలూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఒక వరమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తోడుగా నడిచేందుకు వాలంటీర్స్ రాజీనామా



పెదకాకాని మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తోడుగా నడిచేందుకు తమ వాలంటీర్ల పదవికి రాజీనామా చేశామని వాలంటీర్లు అన్నారు. పెదకాకాని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన 30 మంది వాలంటీర్లు మంగళవారం సాయంత్రం గం. 6 లకు రాజీనామా చేసి ఎంపీడీవో మల్లికార్జున రావుకి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి అండగా,, తోడుగా నడిచేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల ఒకటవ తేదీ అందజేసే పింఛన్లు పంపిణీలో వాలంటీర్లు భాగస్వామ్యం అవ్వ, తాతలకు నేరుగా ఇంటి దగ్గరకే వెళ్లి పెన్షన్ను అందజేశామని తెలిపారు. అలాంటిది ఎన్నికల కమిషనర్ పెన్షన్ కంపెనీలో వాలంటీర్లను పాల్గొనవద్దని చెప్పడంతో మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు తెలిపారు.

# నసీర్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు పెద్ద తెదేపాలో చేరిక



గుంటూరు, మేజర్ న్యూస్ : ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ ఈరోజు స్వర్ణకారుల సంఘంలోని ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామమణి ఈరోజు వారు వారి సమస్యలను తెలియజేశారని స్వర్ణకారుల సంఘానికి కార్మికులుకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి అండగా నిలవాలని సంఘానికి ఒక ప్రత్యేకమైన ఆఫీసు కోరినట్లు తెలిపారని అందుకోసం పార్టీ అధికారంలోకి రాగానే కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలియజేశారు స్వర్ణకారుల సంఘం లో వైసీపీకి చెందిన స్వర్ణకారుల సంఘం నాయకులు, కార్మికులు అంజాద్ ఖాన్, బషీర్, అనిల్ కుమార్, సుభాని, సల్మాన్, సత్తార్, గౌస్, రఫీ, జీలని, సమీయుల్లా, 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు, వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, మాజీ హజ్ కమిటీ డైరెక్టర్ హసన్ భాష,,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్,స్వర్ణకారుల సంఘం నగర అధ్యక్షులు మహందా భాయ్, కాలం,రెహానా,కృష్ణ, క్రాంతికుమార్.

## మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన నేలవల్లి మీనాక్షిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : ఎస్ ఎస్ సిపరీక్ష ఫలితాలలో దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన నేలవల్లి మీనాక్షి నీ మంగళ వారం. పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి శాలువాతో సత్కరించారు. యుటిఎఫ్ శాఖకు చెందిన పలువురు ఉపాధ్యాయులు అత్యధిక మార్కులు పొందిన మీనాక్షిని శాలువతో సత్కరించి 5 116 రూపాయలు సహాయాన్ని అందజేశారు .బాలికల పాఠశాలకు చెందిన నేలవల్లి మీనాక్షి మండల స్థాయిలో 565 మార్కులు సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు అభినందించారు.

## పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చులను సంబంధిత రిజిస్టర్లో నమోదు చేయాలి

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరూ వారి ఎన్నికల ఖర్చును సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి గణీయ తెలిపారు. నమోదు చేసిన ఖర్చుల రిజిస్టర్, బిల్లులను మే 1 తారీఖున, మే 5,10 వ తారీఖున ఆ తేదీలలో నమోదు చేసి అభ్యర్థులు ఆయా తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు అభ్యర్థి గానీ, వారి తరపున ఎలక్షన్ ఏజెంట్ ద్వారా గానీ ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులు చే తనిఖీ చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి తెలిపారు.

## తెలంగాణ మద్యం తరలిస్తున్న ఇరువురు అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: అక్రమంగా మినీ లారీలో తెలంగాణ మద్యం తరలిస్తున్న ఇరువురు వ్యక్తులను సెబ్ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టు వివరాలు సెబ్ ఏ ఎస్ పి వెంకటేశ్వరరావు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాటల్లో... సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సెబ్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు పోలేరమ గుడి వద్ద సిబ్బంది వేచి ఉన్నారు. అదే సమయంలో అటుగా వస్తున్న అశోక్ లైలాండ్ మినీ లారీ ని అధికారులు తనిఖీ చేశారు. టమాట ప్లాస్టిక్ ట్రేస్ కింద తెలంగాణ మద్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 133 అట్ట పెట్టెలో 6376 క్వార్టర్ సీసాలో ఉన్నట్లు గుర్తించాం. వాటి విలువ సుమారు రూ.8,03,376 లు గా ఉంటుందని ఏ ఎస్ పి తెలిపారు. మద్యం రవాణా చేస్తున్న వాహనం డ్రైవర్ పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన గోసుల శ్రీను, వాహనం ఓనర్ గుంటూరు నగరాలు సరస్వతి కాలనీకి చెందిన పాలెం రామ్మోహన్ రావు లను అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి మద్యం సీసాలు తెప్పించిన గుంటూరు జిల్లా తాళ్లూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన పెనుమాక పూర్ణచంద్రరావు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన హనుమంతరావు, తెలంగాణ ఎస్సార్ వైన్స్ లైసెన్స్ దారుడు తో కలిపి ముగ్గురుని అరెస్ట్ చేయాల్సి ఉందని ఏఎస్పి వెంకటేశ్వర రావు వివరించారు. మినీ అశోక్ లైలాండ్ ను సీజ్ చేశామన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన ఈ.ఏస్ ఎల్ రంగారెడ్డి, ఏ ఈ ఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రత్తిపాడు ఇన్ ఛార్జ్ ఎస్. హెచ్. ఓ సిహెచ్ మాధవి, సెబ్ గుంటూరు -1,2 సిఐలు విజయకుమార్, లత, ఎస్.ఐ లు టీ తులసి, రహమాన్ లను జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడీ, సెబ్ ఏఎస్పీ వెంకటేశ్వరరావు లు అభినందించారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబుకి మద్దతు. ఇచ్చిన మాదిగ మహాసేన



గుంటూరు జిల్లా. నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఈరోజు మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ గారు పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో మాదిగల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక మాదిగ మహాసేన సంఘీభావం తెలియపరిచారు అదేవిధంగా మాదిగల సమావేశం ఏర్పాటు చేసి మాదిగలంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కరపత్రాలను అందించడం అలాగే జగన్మోహన్ రెడ్డి గారు మాదిగ లకు అందించిన సంక్షేమ పథకాలను దీంట్లో ముద్రించడం జరిగింది ఇవన్నీ చదివి ప్రతి మాదిగ పల్లెలో జగన్మోహన్ రెడ్డి గారు మాదిగలకు చేసిన పథకాలు వివరించి ప్రతి గడప గడపకు తిరిగి ప్రతి మాదిగ కుటుంబానికి కరపత్రం పంచి మరలా జగన్ మోహన్ రెడ్డి గారిని సీఎం గా గెలిపించుకోవాలని మాదిగ మహాసేన సభ్యులు ప్రజలకి తెలియ పరిచటం జరిగింది ఈ కార్యక్రమంలో ,మాదిగ మహాసేన గౌరవ అధ్యక్షులు మలవరపు రవిరాజు, అఖిల్, కిరణ్, విజయ్,కూచిపూడి గోపి, రుద్ర పోగు రమేష్, ఈపూరి తిరుప తిరావు, ముస్నంగి వసంతరావు, మరియు తదితరులు పాల్గొన్నారు

## పేదరికం లేని గుంటూరును తయారు చేస్తాను



పెదకాకాని మేజర్ న్యూస్: గుంటూరు నగరం గురించి ప్రపంచ స్థాయిలో చర్చించుకునే విధంగా అభివృద్ధి చేస్తానని పేదరికం లేని గుంటూరును నిర్మించడమే తన లక్ష్యమని కూటమి ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధి లోని నంబూరు గ్రామం రైయిన్ ట్రీ పార్కులో జరిగిన కార్నర్ సమావేశంలో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పొన్నూరు నియోజ కవర్గ జనసేన పార్టీ సమన్వ యకర్త వడ్రాణం మార్కొండేయులు బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమైనదని ఓటు హక్కును వినియోగించుకొని ఓటు విలువను పెంచాలని సూచించారు ఐజయం సమీపంలో గల డాంగే నగర్ లోని పోలింగ్ బూతు ఉందని ఐజేయం వాసులందరూ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కు పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరేళ్ళ వెంకటేశ్వరరావు మండలంలోని తెలుగుదేశం పార్టీ మరియు జనసేన బిజెపి పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజ కవర్గం, మండలం, గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ తోనే సంక్షేమ పథకాలు సాధ్యం



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు కోరారు. అంబటి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు మహిళా కౌన్సిలర్లు నాయకులతో కలిసి స్థానిక 13 ,14 వార్డుల్లో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రావాలంటే లను గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతా యని, రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని వారు తెలిపా రు. విద్య వైద్యం వ్యవసాయ రం గాలలో సమూ లమైన మార్పులు తీసుకురా వడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసా య కూలీలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. 2024 మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను కొనసాగించడంతోపాటు వాటి స్థాయిని మరింత పెంచే విధంగా రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. చేయగలిగింది మాత్రమే మేనిఫెస్టోలో ఏర్పాటు చేసి మేనిఫెస్టోను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం, గేరా కుమారి, అనిల కుమారి, షేక్ షర్మిల, కమలమ్మ, విజయబాబు, బోయిన సీనియర్ నాయకులు బొద్దులూరి రంగారావు. డక్కుమళ్ళ రవి కుమార్ ,యాటాటి చంద్ర మౌళి. ప్రత్యూష,తేజ, దూళ్ళ జంగ మయ్య. మోపర్తి లాబాన్. వేముల మూర్తి రాజు. మండ్రు వెంకట రత్నం, అంజుమన్ కమిటీ అధ్యక్షులు మాము. పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ,కె. సుషో బిత అమీర్నేని సాంబ శివ రావు. మోపర్తి శ్రీరామ్, పరిశా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ డి ఏ ను ఓడించండి.... ఇండియా కూటమిని గెలిపించండి



తాడికొండ, మేజర్ న్యూస్ : దేశంలో ఎన్డీఏను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. వి. వి ప్రసాద్ కోరారు. తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ సిపిఐ కార్యాలయంలో తాడికొండ, పెదకూరపాడు నియోజకవర్గాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ముప్పాళ్ళ ,ప్రసాద్ మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయటమే సరిపోయిందని మండిపడ్డారు. 2014 ముందు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు సామాన్య మానవునికి అందుబాటులో ఉన్నాయని , ఆ పరిస్థితి లేకుండా పోయిందని దుయ్యపట్టారు. మోడీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని దేశ ప్రజలకు హామీ ఇచ్చారని ఆ హామీ ఏమైందని నిలదీశారు. మోడీ పాలనలో మతోన్మాదం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థిగా గుంటూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచాల సుశీల్ రాజాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివ శంకర్రావు ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామకృష్ణ ,పొన్నెకల్లు గ్రామ కార్యదర్శి రామినేని రామారావు, సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, పార్టీ నాయకులు కే. శ్రీనివాసరావు, గుర్రంకొండ సత్యానందం, రామినేని నరసింహారావు, కోట భారతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వెంకయ్య మరణం పార్టీకి తీరని లోటు: జీవి

వినుకొండ, మేజర్‌న్యూస్

పార్టీ సీనియర్ నాయకుడు, ఈపూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఘన నివాళి అర్పించారు.వినుకొండ 32వ వార్డు తారకరామ్ నగర్‌లోని వెంకయ్య నివాసానికి వెళ్లి భౌతికకాయం వద్ద అంజలి ఘటించి కుటుంబసభ్యులను పరామర్శించారు.వెంకయ్య భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.అనంతరం వెంకయ్య అంతిమ సంస్కారాల్లో పాల్గొన్న జీవీ పాడె మోసి కన్నీటి వీడ్కోలు పలికారు.అంతకు ముందు వెంకయ్య భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి,తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడిన జీవీ గన్నమనేని వెంకయ్య హఠాన్మరణం ఎంతో విస్మయానికి గురిచేసిందన్నారు.ఆయన అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. వెంకయ్య మరణంతో మంచి సహచరుడిని,మిత్రుడి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకయ్య మరణం పార్టీ కి తీరని లోటు అన్నారు.మొదట్నుంచి కలిసే రాజకీయాలు చేశామని,ఎన్నో విషయాల్లో ఆయన తనకు తోడుగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.వెంకయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.



# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

కారంపూడి, మేజర్‌న్యూస్

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన కారంపూడిలో బూత్ నెంబర్ 280 లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్సీపీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిన్నెల్లి. రామకృష్ణారెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని వైసీపీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని మరలా జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వాదిస్తే ప్రతిఒక్క పేదవా డికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఈ సందర్భ ంగా ఓటర్లకు వారు తెలియజేసుకుంటూ ప్రచారన్ని ముమ్మరం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి, బూత్ కన్వీనర్ మస్తాన్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా. ప్రసాద్, ఎంపీటీసీ వేముల. లింగయ్య, ఆరిఫ్, నాగుల్ మీరా, బందర్ బుడేసా, చోటా. కరీమ్, చల్లా. అనిల్, సాజన్, మైలా. ఆనందరావు, మగ్రి. శేషయ్య, కరెంటు పెద్దసైదా, మగ్రి. శేషయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బాబా, దర్జి. కృష్ణ, రఫీ, టాపీ మేస్త్రి నాగుల్ మీరా, గలం . కోటయ్య తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫోటో&వీడియోగ్రాఫర్స్ ఆత్మీయ సమావేశం






వినుకొండ, మేజర్‌న్యూస్


పట్టణం నందు ఫోటో గ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు,సతీమణి గోనుగుంట్ల లీలావతి,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులు గా హాజరు అయ్యారు.ఈ సందర్భం అసోసియేషన్ బిల్డింగ్ కి సహాయం కోరగా వారు మాట్లడుతూ ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారం లోకి రాబోతుంది అని అధికారంలోకి వచ్చిన వెంటనే ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ కి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని తెలియజేసారు. మాప్రభుత్వం ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశానికి జనసేన పార్టీ నియోజకవర్గ సమ న్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్, నియో జకవర్గ బిజెపి ఇన్చార్జ్ యార్లగడ్డ లెనిన్,ఆయా పార్టీ లనాయకులు,ఫోటో & వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## వసతి భవనాల నిర్మాణ పనుల లోపాలను సహించం



వినుకొండ, మేజర్‌న్యూస్

భవన నిర్మాణాల్లో నాణ్యతను పాటించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ బి రవీంద్రారెడ్డి అన్నారు.స్థానిక వినుకొండ చెక్క వాగు వద్ద నిర్మాణంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర తరగతి గదులు మరియు వసతి భవన నిర్మాణాలను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న గిరిజన గురుకుల భవనాల నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చారు.నాన్యతా ప్రమాణాలలో లోపం ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ అరిగెల రాంబాబు,ఎఇఇ షేక్ రియాజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ అరాచక పాలన అంతం... కూటమి విజయం తథ్యం

గురజాల, మేజర్‌న్యూస్

వైసీపీ అరాచక పాలన అంతం... కూటమి విజయం తథ్యం– అని గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరుకే యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అని యువకులకు ఉద్యోగాలు లేవు.... శ్రామికులకు పనిలేదు....రైతుకి గిట్టుబాటు ధర లేదు అని విమర్శించారు. వైసిపి మేనిఫెస్టో హామీలు 99 %శాతం అమలు చేశామని చెప్పు, ప్రజలను మోసగిస్తున్నారని, వైసిపి పెత్తందారీ పాలనలో రాష్ట్రం విధ్వంసం, ల్యాండ్, శాండ్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యంతో 8 లక్షల కోట్లు కొట్టేసింది అని, విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది అరోగ్యాలు పాడుచేసి 30 వేల మంది మహిళలు మాంగల్యాలను మంటగలిపింది అని, మద్యపానం నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని చెప్పి,మద్యం ఏరులా పారిస్తు, 40వేల కోట్లు పక్కదోవ పట్టించారని విమర్శించారు. ఋషికొండను బోడి గుండు కొట్టించిందే కాక,40 వేల కోట్లు భూకబ్జాలు చేసింది అని,వైసిపి పరిపాలనలో 30000 మంది యువత అదృశ్యమయ్యారు, పంచాయితీ, మున్సిపల్ నిధులు 12 వేల కోట్లు దారిమళ్లించారు, పెట్రోల్ డీజిల్ ధరల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంగా నిలబెట్టిన ఘనత వైసిపిదే అని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రాజధాని లేదు కానీ,గంజాయి డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చి యువతని నాశనం చేసింది వైసిపి ప్రభుత్వం అని, ఉద్యోగులను,యువతను, రైతాంగాన్ని,కార్మికులను, మోసగించారు, రాబోయే కాలంలో వైసీపీ ప్రభుత్వం ఓడిపోతుంది.పొత్తు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# విద్యబోధుగులకు అండగా ఉంటాం




నరసరావుపేట, మేజర్‌న్యూస్

మేధావులుగా ఎంతో మందిని తీర్చిదిద్దిన విద్య బోధకులను మద్యం షాపుల వద్దనే నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందని . అరవింద్ బాబు అన్నారు. తొలి సంతకం డీఎస్సీపైనే పెడతామన్న చంద్రబాబు ని గెలిపించుకోవడం మా వంతు కృషి చేస్తామని అన్నారు. గురువులను దైవంగా భావించే టీచర్లను దేశంలో ఎక్కడా లేనివిధంగా మద్యం షాపుల ముందు కాపలా పెట్టి, మరుగుదొడ్లు శుభ్రం చేయించిన ఘనత జగన్ రెడ్డి అని నరసరావుపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు ధ్వజమెత్తారు.పట్టణంలోని నవయుగ కన్వెన్షన్లో నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.గురువులతోనే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. అలాంటి గురువులను అవమానించి అణచివేసిన జగన్ రెడ్డి అని మండిపడ్డారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులంతా చంద్రబాబు హయాంలో నియమితులైన వారేన్నారు.మెగా డీఎస్సీ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఒక ఉపాధ్యాయ పోస్ట్ ని కూడా భక్తి చేయలేదు పేర్కొన్నారు.పైగా రేషనలైజేషన్ పేరుతో నియామకాలు చేయబోనని చెప్పి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తెచ్చుకున్నాడని మండిపడ్డారు.ఉపాధ్యాయ నియామకాలు లేకుండా విద్య వ్యవస్థను జగన్ రెడ్డి నాశనం చేశాడన్నారు.అధికారంలోకి వస్తే తొలి సంతకం డీఎస్సీ పైనే అని చెప్పిన చంద్రబాబుని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని డా??చదలవాడ అరవింద బాబు సూచించారు.

# గడపగడపకు సంక్షేమాన్ని అందించిన వైసీపీని ఆశీర్వదించండి

- టీడీపీ మాయ మాటలు నమ్మొద్దు
- జగనన్న అంటే ప్రజలకు నమ్మకం
- అభివృద్ధి... సంక్షేమం చూసి ఓటు వేయండి
- యెనుముల మురళీధర్ రెడ్డి







గురజాల, మేజర్‌న్యూస్

ప్రతి గడపకు సంక్షేమం అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా ఉండి.... ఆశీర్వదించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి కోరారు. గురజాల పట్టణంలోని 1వ వార్డులో కౌన్సిలర్ ఆచారి, కాందిమల్ల శ్రీనుతో కలిసి మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమాన్ని వివరిస్తూ....13వ తేదీన జరగబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలు,మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ఓట్లు అడుగుతున్న గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని....ఇప్పుడు కూడా నెరవేర్చగలిగే హామీలు మాత్రమే ఇచ్చి ఓటు వేయమని కోరుతున్న గొప్ప పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, చంద్రబాబు లాగా మభ్యపెట్టే హామీలు జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు ఇవ్వరని తెలిపారు. రానున్న కాలంలో మరింత మెరుగైన పాలన అందించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు అమలు సాధ్యం కాని హామీలతో మరోసారి మీ ముందుకు వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని, మంచి చేసే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలకు జగనన్న అంటే ఓ నమ్మకం...ఓ భరోసా అని తెలిపారు. మళ్లీ ఐదేళ్లపాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అభ్యర్థిగా కాసు మహేష్ రెడ్డి ని, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ షేక్ బడే జానీ, సీనియర్ నాయకులు వీరంరెడ్డి అమరారెడ్డి, తాయా వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఎకౌంట్లో లోకి పింఛన్లు పంపిణీ



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో గల సామాజిక భద్రతా పెన్షన్లు మే నెల ఫించన్లు డి.బి.టి. ద్వారా అనగా పెన్షనర్ ఆధార్ కార్డుకు లింక్ అయిన బ్యాంక్ అకౌంట్కు డైరెక్ట్ ప్రభుత్వము నుండి 1వ తారీఖున ఫించను జను అవుతుంది, జమ అయిన సమాచారం మెసేజ్ రూపములో బ్యాంక్ అకౌంట్కు లింక్ అయిన మైబెల్ ఫోన్ కు సమాచారం వస్తుంది మరియు అకౌంట్స్ లేని వారికి సచివాలయ సెక్రటరీల ద్వారా రేపు ఉదయం పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్ళి పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. పెన్షన్ల పంపిణీ గురించి సచివాలయ వెల్ఫేర్ మరియు ఇతర సెక్రటరీలు ఈ రోజు సాయంత్రం ప్రతి పెన్షరికి తెలియజేస్తారు.ఎవరు సచివాలయాననికి గాని, బ్యాంకులకు గాని వెళ్ళి వకాబు చేసుకోవలసిన పని లేదు. రేపు ది.01.05.2024న మేడే సందర్భముగా బ్యాంకులకు సెలవు దినము కావున. 2వ తేది నుండి ఎప్పుడైనా తమ తమ బ్యాంక్ ఖాతాలు ఉన్నటువంటి తమ నగదును తీసుకొనవచ్చు అని తెలిపారు. నగదు బ్యాంకు ద్వారా డ్రా చేసుకొనుటకుగాను ఏదైనా సహాయం అవసరమైనచో మీ సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీని సంప్రదించి సహాయాన్ని పొందవచ్చునని తెలియజేయడమైనది. డి.బి.టి. ద్వారా చెల్లించే పెన్షన్లు: 8187, ఇంటి వద్దకు వెళ్ళి చెల్లించే పెన్షన్లు : 2910, మొత్తం పెన్షన్లు: 11097 ఉన్నట్లుగా మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## 12వ వార్డ్ లో ఎన్నికలు ప్రచారం



గురజాల, మేజర్‌న్యూస్

గురజాల పట్టణంలోని 12వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డిని, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని 12వ వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల వెంకటనారాయణ మంగళవారం సాయంత్రం ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధిస్తేనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు వివరించారు.

# కన్నా విజయానికి మద్దతు తెలిపిన బొర్రా



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

సత్తనపల్లి నియోజకవర్గం ఎన్ డిఏ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, అదేవిధంగా బొర్రా వెంకట అప్పారావు మొన్నటిదాకా జనసేన సమన్వయ కర్తగా ఉన్నారు. చిన్న చిన్న సమస్య వల్ల ఆయన కూడా సత్తెనపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు ఈ సైకో ప్రభుత్వాన్ని అందరం కలిసి ఓడించి, అంతమొందించి, ఇంటికి పంపించాలంటే అందరం కలిసి పని చేయాలి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం కన్నా లక్ష్మీనారా యణ, బొర్రా వెంకట అప్పారావు, యరపతినేని శ్రీనివాసరావు అనే నేను మాట్లాడుకొని కొర్ర అప్పారావు చేత నామినేషన్ విత్ డ్రా చేయిం చుకొని కన్నా లక్ష్మీనారాయణ విజయం కోసం కృషి చేయాలని మాట్లాడుకోవడం జరిగింది. చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, లక్ష్మీనారాయణ ఆశీస్సులతో కొర్ర అప్పారావు కి టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి గౌరవప్రదమైన పదవి ఇవ్వాలని కన్నా కూడా నిర్ణయించారు. ఆ విషయం వారు కూడా చెబుతారు. చిన్న చిన్న పొరపాట్లు ఉన్నా అందరం కలిసి చర్చించుకొని కన్నా విజయంకోసం కృషి చేద్దామని నిర్ణయించుకున్నాం. ఈ ఐదు సంవత్సరాల అరాచక పరిపాలనను ఓడించి, అంతమొందించి ఇంటికి పంపించడానికి అందరం కృషి చేయాలి. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమల్లోకి రావాలంటే ఎన్ డి ఏ కూటమి ఆంధ్రప్ర దేశ్ లో అధికారంలోకి రావాలి. బొర్రా పెద్ద మన సు చేసు కొని కన్నా విజయానికి కృషి చేస్తున్నం దు కు అప్పా రావుకి మా కృతజ్ఞతలు అని తెలిపిన యరపతినేని.

## సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

**- యరపతినేని నాగమణి**



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

ఈరోజు పట్టణంలోని కళ్ళం టౌన్ షిప్ నందు యరపతినేని శ్రీనివాసరావు సతీమణి యరపతినేని నాగమణి యన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కళ్ళం టౌన్షిప్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ని, నరసరావుపేట పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం చెయ్యటం జరిగింది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పదవులలో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా కూటమి గెలిపించండి

నూజెండ్ల, మేజర్‌న్యూస్

రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా కూటమి ఏర్పడిందని పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య అన్నారు. బీజేపీ- టీడీపీ- జనసేన కూటమితరుపున వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు మరియు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీ క్రిష్ణ దేవరాయలు విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ కార్యకర్తలు మంగళవారం మండలంలోని తలార్లపల్లె గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సుపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత వలస వెళ్లిపోతున్నారన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ఎండ్లూరి వీరయ్య విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యుడు యాదాల అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టుపల్లి శ్రీనివాసరావు, పల్నాడుజిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు జడ్డా లక్ష్మీనారాయణ, ఈపూరు మండలాధ్యక్షుడు వేమా ఏడుకొండలు, నూజండ్ల మండలాధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలకు అప్రమత్తంగా ఉండండి

పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో సైబర్ నేరాలు నియంత్రణలో భాగంగా గౌరవనీయులు శ్రీ ఎన్ సంజయ్ ఐపిఎస్ అడిషనల్ డీజీపీ తెలిపిన వివరాల ప్రకారం 75 మంది వివిధ హోదాలలోని పోలీసు సిబ్బందిని నిరంతరం బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న 07 సిఐడి ప్రాంతీయ కార్యాలయాలలో సైబర్ ఎనాలసిస్ మరియు టాస్క్ ఫోర్స్ టీమ్స్ ను(07 బృందాలను) ను నియమించి వారికి సాంకేతిక శిక్షణ ఇవ్వడం జరిగింది. సదరు బృందాలు ఎప్పటికప్పుడు సైబర్ నేరాల సమాచారం సేకరించి సదరు



నేరాలను విశ్లేషించడం జరుగుతుంది. దీనిలో భాగంగా షేక్ అబ్దుల్ బారి, s /o షేక్. కరిముల్లా, బిగ్ బజార్ ఈమని, దుగ్గిరాల మండలం, గుంటూరు అనే సైబర్ మోసగాడు సుమారు 02 ఆన్లైన్ ఫిర్యాదులులో నేరస్తుడుగా ఉన్నట్లు మేము గమనించినాము. లోన్ ఇప్పిస్తానని లోని యాప్ ద్వారా డబ్బు మంజూరు అయిన తరువాత, తక్కువ లోన్ వచిందని మరల తిరిగి చేస్తే ఎక్కువ లోన్ వస్తుందని నమ్మించి వారి దగ్గర నుండి ఫోన్ పే ద్వారా తన అకౌంటు కి వేయించుకుని మోసం చేయడం జరుగుతుం దని వివరించారు. ఈ విధంగానే షేక్ అబ్దుల్ బారి, s /o షేక్. కరిముల్లా ఇంకా ఎంత మందిని మోసం చేసినది విచారణలో తెలియాల్సి ఉందని అన్నారు. నేరస్తుడు షేక్ అబ్దుల్ బారి, s /o షేక్. కరిముల్లా మోసం చేసే విధానం: షేక్ అబ్దుల్ బారి, s /oషేక్. కరిముల్లా 36 yrs అనే నేరస్తుడు , నరసరావు పేట నందు డిగ్రీ పూర్తి చేసినాడు. ఎలాగైనా డబ్బును సులభంగా సంపాదిం చుకోవాలని దుర్బుద్ధితో ఆన్లైన్ లోన్స మోసాలకు పాల్పడినట్లుగా వివరించారు. తెనాలి పట్టణంలోని పాండురంగ పేట కు చెందిన ఏడుకొండలు S/o హరిబాబు అనే వ్యక్తి కి లోన్ ఇప్పిస్తానని లోని యాప్ అయిన TATA CAPITAL, MONEY VIEW ద్వారా ఫిర్యదిదారుడు వివరాలతో లోన్ అప్స్ లో ఎకౌంటు ఓపెన్ చేయించి 3 లక్షల రూపాయల నగదలోను లోన్ గ ఇప్పిస్తానని నమ్మించి ముందుగా 26 వేలు, 49 వేలు ఈ విధంగా వచ్చిన డబ్బును తక్కువ లోన్ వచిందని మరల తిరిగి చేస్తే ఎక్కువ లోన్ వస్తుందని నమ్మించి సుమారు 1,16,000/- వరకు వారి దగ్గర నుండి PHONEPE UPI ద్వారా తన అకౌంటు కి వేయించుకుని వారిని మోసం చేయడం జరుగుతుంది, తరువాత ఫిర్యాది ఎకౌంటు నుండి నెలవారిగా ఈఎంఐ లుగా కట్టవలసి వస్తుందని నమ్మించాడు. ఈ నేరస్తుడు మీద క్రైమ్ నెంబర్. 113/2024, 420 IPC, ఈ నేరస్తుడుకి సంబంధించ వివరాలను తెనాలి పోలీసు వారికి తెలియజేయగా, వారు అతనిని అరెస్ట్ చేసి విచారణ కొనసాగించుచున్నారు. ఈ నేరస్తుడు చేసిన మిగిలిన నేరాల గురించి పూర్తి వివరాలు నేర పరిశోధన లో తెలియాల్సివుంది.

పై కేసును గుంటూరు CID, RO అయిన శ్రీ CH. రవి కుమార్ . Dy. SP ఆధ్వర్యం 65 గీ 6 చేదించిన గుంటూరు సిఐడి సైబర్ క్రైమ్ అనాలసిస్ అండ్ టాస్క్ ఫోర్స్ టీం ఎన్ వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ , గౌరవనీయులు శ్రీ సంజయ్ IPS, Addl. DGP, సిఐడి మరియు శ్రీమతి మల్లికా IPS, CID, Cyber Crimes అభినందిం చారు. ఇలానే ప్రతి CID Regional offices నందు నియమించిన సైబర్ అనాలసిస్, టాస్కోర్స్ టీమ్స్ యొక్క పనితీరును ఉధృతం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సైబర్ నేరాలను తగ్గించి నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా . చూస్తామని తెలిపారు

**ప్రజలకుగమనిక**

ప్రజలు ఆన్లైన్ లోన్స్, ఆన్లైన్ , గుర్తింపు లేని వ్యక్తులు దగ్గర ఖచ్చితంగా పూర్తి అవగాహన కలిగి ఉండి ఇటువంటి మోసపూరితమైన మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు నేరాలు పైన అవగాహన కలిగి ఉండి, అపరిచిత వ్యక్తులు మాయమా టలు నమ్మి ఎటువంటి డబ్బులు చెల్లించవద్దని, ఒకవేళ ఎవరైనా మోసపోతే తక్షణమే 1930 అను toll fre నెంబర్ కు లేదా www.cybercrime.gov.in అనే వెబ్సైట్ లో లాగిన్ అయ్యి ఫిర్యాదు చేయమని మరియు దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు సమాచారం అందించమని మనవి.

## టీడీపీలోకి వలస బాట



నరసరావుపేట మేజర్ న్యూస్

రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాదరణ భారీగా చేరిన గురవాయపాలెం ప్రజలు అరవింద బాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసిపి,కాంగ్రెస్ నాయకులువరుస చేరికలతో నరసరావుపేట ఉమ్మడి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు హీటు పుట్టిస్తున్నారు.నరసరావుపేట మండలం గురువాయపాలెం కాంగ్రెస్ నేత గర్నెపూడి పులిరాజు సహా 25 కుటుంబాలు,వైసీపీకి చెందిన గర్నెపూడి రమేష్,గుడిపూడి సతీష్,ప్రత్తిపాటి ఏసు తదితరులు పార్టీలో చేరారు.అందరూ నాయకులకు అరవింద బాబు పార్టీ కండువాలు కప్పిసాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటానని,అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి: లీలావతి



వినుకొండ, మేజర్‌న్యూస్

ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ కూటమి అభ్యర్థి సతీమణి,శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి డిమాండ్ చేశారు.వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన పాలేటి శోభన్ బాబు,పాలేటి చిరంజీవి,పాలిటి మరియదాసు కుటుంబాలను ఆమె మంగళవారం పరామర్శించారు.బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి, పక్క నిర్మాణాలు చేపట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అగ్ని ప్రమాదం బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమాలపై అరెస్టులు పల్నాడు నుంచే మొదలు పెట్టాలి: జీవీ

నూజెండ్ల, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో ఇసుక అక్రమాలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభిస్తే అది పల్నాడు ప్రాంతం నుంచి మొదలు కావాలన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. మరీ ముఖ్యంగా గుండ్లకమ్మ వాగును కొల్లగొట్టిన ఇసుక బందిపోటు బొల్లా బ్రహ్మ నాయుడితో తక్షణం ఊచలు లెక్కబెట్టించాలన్నారా యన. నిత్యం వందల ట్రాక్టర్లతో కేవలం ఇసుక మాఫియాతోనే బొల్లా అడ్డగోలుగా వందల కోట్లకు పడగలెత్తారని విమర్శించారు జీవీ. నూజండ్ల మం డలం వి.అప్పాపురం పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. 35 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకు న్నాయి. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు జీవీ ఆంజనే యులు, మక్కెన మల్లికార్జునరావు. అనంతరం మాట్లాడిన జీవీ రాష్ట్రంలో ఇసుక అక్రమాలు అరిక ట్టాలంటూ సుప్రీం కోర్టు కూడా తలంటిన నేపథ్యం లో ఆ ఇసుక దొంగలందరి గ్యాంగ్‌లీడర్ జగన్ తల ఎక్క డ పెట్టుకుంటారని ప్రశ్నించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ కనిపిస్తోన్న ఇసుక అక్ర మా లు ఇంతకాలం అధికారుల కళ్లకు మాత్రం కనిపించక పోవడమే పెద్ద విడ్డూరమన్నా రాయన. ఈ జిల్లాకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యే లూ అదే పనిలో ఉన్నా ఇంతకాలం అధికారం అడ్డం పెట్టుకుని తప్పించుకుని తిరుగుతున్నారని, సుప్రీం తీర్పుతో అయినా వాళ్లందరిపై చర్యలు



చేపట్టాల న్నారు జీవీ. బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరి శంక రరావు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, అంబటి రాంబాబు, విడదల రజిని వీళ్లంతా ప్రత్యక్షం గా, పరోక్షంగా ఇసుక అక్రమా ల్లో పాపం పంచుకున్నవారే అని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇకనైనా వారి అసలు స్వరూపాలు గుర్తించి ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు జీవీ ఆంజనేయులు. వి.అప్పాపురం నుంచి తెలుగు దేశంలో చేరిన వారిలో నాగ సుబ్బారెడ్డి, గోగుల మూడి శ్రీనివాసరెడ్డి, నాగ గురవారెడ్డి, నాగ వెంకట శేషిరెడ్డి, గోగులమూడి కృష్ణారెడ్డి, కుర్రా బ్రహ్మారెడ్డి, కొత్త రోజారాణి, తూ మాటి ప్రభాకరరావు, దాసరి కోటేషు, కొత్త లింగ య్య, కొత్త చెంచయ్య, మందా నరసయ్య, తూమాటి సుం దరరావు, తూమాటి లింగయ్య, ఆళ్ల వెంక టేశ్వ రరెడ్డి, అంజిరెడ్డి, నాగిరెడ్డి నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైసీపీ ప్రభుత్వం దళితులను అణచివేసింది

రెంటచింతల, మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక అంతోని వారి కాలనీలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ మర్రి రాజ్ కుమా ర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దళితులకు స్థానం లేదు అన్నది అక్షర సత్యం. ఆ సత్యాన్ని బహు జనులు, దళిత సంఘాలు ఎప్పుడో గుర్తించాయి. ఉత్తరాంధ్రాను మొదలుకొని రాయలసీమ వరకు నిత్యం దళితలపై జరుగుతున్న దాడులు, బెదిరింపుల అనేవి లెక్కకుమించినవి. ఇంత వివక్ష ఎందుకో అర్థం కాదుకానీ ..స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు కూడా ఇంతలా దేశ వ్యాప్తంగా ఇటువంటి దాడులు ఏపీలో తప్ప ఎక్కడ చోటు చేసుకోకపోవడం గమనార్హం. దళిత ఓటు బ్యాంకుతో గద్దెనెక్కిన జగన్ కు ఈ దాడుల లెక్క పట్టదా అని మర్రి రాజ్ కుమార్ ప్రశ్నించారు. దున్నపోతుమీద వాన చందమే. ప్రశ్నిం చిన తెలుగుదేశం నేతలపై అధికార పార్టీకి చెందిన దళిత నాయకులతో అసభ్య పదజాలంతో విరుకుపడేలా పురికొల్పు తున్నారు. దళితులు, గిరిజనులు, మైనా ర్టీలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారంటే చాలు వారిని నామినేషన్లు వేయకుండా అడ్డు పడటం, ఒప్పు కొకుంటే దాడులు చేయడం జగన్ రెడ్డి ప్రభుత్వంలో పరిపాటిగా మారిందన్నారు. వైఎస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన నాటినుంచి దళితలపై సాగిస్తున్న నరమేథం, ఊచకోతలు అన్నీఇన్నీ కావన్నారు. అనంతరం మాలలకు జరిగిన అన్యాయాలను వివరిస్తూ నియోజక వర్గంలోని మాల సామాజిక వర్గంకు చెందిన నేతలతో నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కి మద్దతు గా నియోజకవర్గం లోని మాలల అభివృద్ధికై చంద్రన్న ఇచ్చిన హామీలను వివరిస్తూ ఈరోజు నాయుడు పేట, అంతోని వారి కాలనీలో కరపత్రా లను పంపి ణీ చేసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు, సాగర్ సంగీతరావు, ముచ్చు రాజు, యోగి, ఎం విజ య సారధి, మర్రి సాగర్, బి చంద్రశేఖర్. రాంబాబు. సవర్ణ బాబు. బొంత బ్రహ్మయ్య. బొంత నాగరాజు. సిహెచ్ శంకర్. యాకోబు అంతాను వారి కాలనీ దళిత నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా రెబల్ అభ్యర్థిగా "వేణుమాధవరెడ్డి " పోటీ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా మేకల వేణు మాధవరెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. సత్తెనపల్లి మండలం పాకాల పాడు గ్రామానికి చెందిన వేణు మాధవ౦ెడ్డి ఎం. కాం వరకు చదువుకొని, సోలార్ కాంట్రాక్టర్ గా ఉన్నారు. తాను ఈ ఎన్నికల్లో వైకాపా రెబల్ అభ్యర్థిగా రం గంలో దిగినట్లు చెప్పారు. మంగళవారం రాత్రి స్థానిక కార్తీక్ రెసిడెన్సి లో జరి గిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో తాను సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది జగనన్నకు ఈ సీటును గిఫ్టుగా ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. వైకాపాలో వచ్చిన చీలికల వల్ల సత్తెనపల్లి సీటు చేజారి పోతుందని భావించి, తాను ఎన్నికల రంగంలో దిగినట్లు ఆయన వివరించారు. జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి చెందిన సత్తెనపల్లిలో మాత్రం మంత్రి అంబటి రాంబాబు ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. ఈ ఐదేళ్ల కాలంలో సత్తెనపల్లి నియోజ కవర్గం లో కనీసం 10% అభి వృద్ధి కూడా జరగలేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. నన్ను గెలి పిస్తే రైతులకు అన్ని విధాల సహాయపడతానని చెప్పారు సాగునీటి సదుపాయం కల్పిస్తానని, సో లార్ పంప్ సీట్లను రైతులకు ఉచితంగా వేయిస్తాన ని హామీని ఇచ్చారు. ఇప్ప టివరకు జరిగిన జరుగుతున్న పరిణామాలను ఓటర్లు గ్రహించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తన ఎన్నికల గుర్తు టీవీ రిమోట్ అని పేర్కొన్నారు. స్థాని కుడిగా తనకు అవకాశం కల్పించాలని నియోజకవర్గ ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ అధికారంలోకి వస్తే పేదలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తాం

కారంపూడిలో నాలుగవ రోజు ఎస్సి కాలనీ ప్రచారకార్యక్రమంలో మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి. బ్రాహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి





కారంపూడి మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ టీడీపీ బీజేపీ జనసేన కూటమి అభ్యర్థి జూలకంటి. బ్రహ్మనందరెడ్డి సతీమణి జూలకంటి. శోభారాణి నియోజకవర్గ పరిధిలోని కారంపూడిలోని ఎస్సి కాలనీలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎస్సి కాలనీ చేరుకున్న బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణిని కాలనీ వాసులు అపూర్వస్వాగతం పలికారు. ఐదవ రోజు ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి. బ్రహ్మానందరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి లావు. శ్రీకృష్ణదేవరాయలును అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లను ఆమె అభ్యర్థించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా నారా. చంద్రబాబు నాయుడు ని గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. అంతేకాకుండా టీడీపీ ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లతో పాటు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు 1500, యువతకు 3000 నిరుద్యోగ భృతి, స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు ఏడాదికి 15000, ప్రతి రైతుకు ఏటా 20000 ఆర్థిక సహాయం తదితర పథకాలను కచ్చితంగా అందజేస్తామని ప్రతి పేదవారికీ అండగా ఉంటామని ఆమె తెలిపారు. ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి టీడీపీ కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమనికి ముందు ఉదయం వినుకొండ రోడ్డులోని ఆదినారాయణ కాలనీలో శోభరాణి ఇంటింట ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు టౌన్ టీడీపీ అధ్యక్షులు కటికల. బాలకృష్ణ, టీడీపీ మైనారిటీ నాయకులు తండా. మస్తాన్ జానీ, షేక్. మోదీన్ సా, తెలుగు మహిళ అధ్యక్షురాలు కాటంరెడ్డి. నాగలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎస్వీఆర్ కృష్ణ, బీజేపీ నాయకులు శెట్టి. హనుమంతరావు, జనసేన పార్టీ నాయకులు రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపి కర్నా. సైదారావు , భవిరిశెట్టి. రామారావు, గోళ్ళా. సురేష్ యాదవ్, పలిశెట్టి. రాఘవ, తోట. నరసింహారావు, టీడీపీ ఎస్టీ సెల్ నాయకులు బాలునాయక్, కేసానుపల్లి కృష్ణ , కాల్వ. పేరయ్య, కాల్వ. విజయ్, రబ్బానీ, పలిశెట్టి. రాఘవ, తదితర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ వీడి టిడిపిలోకి చేరిక



మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని 21 వ వార్డు చెందిన లింగాయతుల కులం వారు 40 కుటుంబాలు గాజుల చిన్న వీరాంజనేయులు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ వీడి టీడీపీ లో కి రావటం జరిగింది..వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించిన జూలకంటి బ్రహ్మరెడ్డి చేరిన వారిలో మాజీ కౌన్సిలర్ అచ్చసాంబశివరావు, ఆడిక కోటేశ్వరరావు, ఆకుల శ్రీశైలం, ఆకుల కోటి ,గాజుల నాగేశ్వరరావు ,అచ్చా నాగరాజు, ఆడిక మల్లికార్జునరావు, అచ్చా మధు ,అచ్చ మహేష్, అచ్చ పాలంకయ్య, అచ్చ నాగేశ్వరరావు, వాలే కోటేశ్వరరావు, జాజుల కోటేశ్వరరావు, తాటిశెట్టి మల్లికార్జున, మరి కొంత మంది లింగాయతులు వైసీపీ పార్టీని వీడి టిడిపిలో చేర్చడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జున రావు, యెనుముల కేశవరెడ్డి,, కంభంపాటి చంటి, కనగంటి కోటేశ్వరరావు,

## ఉచిత కంప్యూటర్ శిక్షణ: మెట్టు గోవిందరెడ్డి



మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్: రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో మాచర్ల, పరిసర గ్రామ ప్రజలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. శ్రీశైలం రోడ్డు లోని స్వామి వివేకానంద స్టూడెంట్స్ హోమ్ నందుఈ కార్యక్రమాన్ని మే ఒకటవ తేదీ నుండి మే 31వ తేదీ వరకు కొనసాగిస్తామని, సమయం ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తామని అన్నారు. కావున మాచర్ల మరియు పరిసర గ్రామ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు. కంప్యూటర్ కోర్స్ నేర్చుకొనుటకు ఆసక్తి కలిగిన విద్యార్థులు 9440006813 మెట్టు గోవిందరెడ్డి నీ సంప్రదించాలని తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు దొంగతనం కేసులో జైలుశిక్ష



వినుకొండ మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాల దొంగతనం చేసిన కేసులో వ్యక్తి కి జైలు శిక్ష పడింది.నూజెండ్ల మండలం అయినవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి గురికాబడిన 33 ద్విచక్ర వాహనాల తాలూకు సంబంధించి అయినవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ అయినా ఎం లక్ష్మీనారాయణ రెడ్డి ఏడు కేసులు నమోదు చేసినారు.ముద్దాయి అయిన యాతం వీరభద్రరావు అను అతనిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరపరిచారు.సదరు ఏడు కేసులలో ముద్దాయి పై నేరం రుజువు అయినందున న్యాయమూర్తి ఏడు కేసులలో ప్రతి కేసుకి ఐదు నెలలు సాధారణ జైలు శిక్ష విధించారు.ఈ ఏడు కేసులలో ప్రాసిక్యూషన్ తరపున దండే వెంకటేశ్వర్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ ఈ శివారెడ్డి సహకారం అందజేశారు.

## జంగాలపల్లె గ్రామంలో టీడీపీ ఎన్నికల ప్రచారం



నూజెండ్ల మేజర్‌న్యూస్: మండ లంలోని జంగాల పల్లె గ్రామం నందు ఎన్ని కల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్య లు తెలుసుకుంటున్న వినుకొండ నియోజకవర్గ టీడీపీ – జనసేన– బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు అలాగే ఈ కార్యక్రమంలో టీడీపీ – జనసేన – బిజెపి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీని వీడి వైసిపిలోకి చేరిక



వినుకొండ, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామ తెలుగు దేశంపార్టీకి చెందిన 30 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి ఈ 5 సంవత్సరాలలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చూసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు. నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలిపారు.


## సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం



వినుకొండ మేజర్‌న్యూస్:సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని జాతీయ ఓసి సంఘం అధ్యక్షులు జి.కరుణాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఓసీ సంఘం అధ్యక్షులు జి.గోవింద్ రెడ్డి పిలుపుమేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వినుకొండకు వచ్చిన సందర్భంగా వారు మాట్లా డుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలకి సామాజక న్యాయం అంది స్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కె దక్కుతుంద న్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు అర్హులైన అగ్రవర్ణాల పేదలకు కూడా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మ్యూఖ్య మంత్రికే దక్కుతుంది అని అన్నారు. గడచిన 58 నెలల కాలంలో రెండు లక్షల 57 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్ర ప్రజలు కరువు కాటకాలతో ఇబ్బందులు ఎదుర్కొ న్నారని 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఎదుర్కోలేక అన్ని పార్టీలు కలుపుకొని ఎన్నికలు వస్తున్నారని కూటమినేతలకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని అన్నారు. వినుకొండ నియోజక వర్గం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం జాయింట్ సెక్రెటరీ రాంప్రసాద్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల సంక్షేమానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్దపీట: అనిల్ కుమార్‌యాదవ్

**అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో 50 ముదిరాజ్ కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలో చేరిక**



మాచర్ల మేజర్ న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్ఆర్సిపి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు, మాచర్ల వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు అన్నారు. మాచర్ల పట్టణానికి చెందిన తాపీ వర్కర్స్ యూనియన్ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టిడిపి నాయకుడు గాజుల చెన్నయ్య టిడిపి పార్టీని వీడి అనిల్ కుమార్ యాదవ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో మంగళవారం వైఎస్ఆర్సిపిలో చేరారు. ఆయనతోపాటు మరో 50 ముదిరాజ్ కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్ఆర్సీపీలో చేరాయి. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్, మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా, నామినేటెడ్ పోస్టుల్లో కూడా 60% సీట్లు ఇచ్చి వారిని రాజకీయంగా ఆర్థికంగా ప్రోత్సహించిన నేత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ముదిరాజ్ ఆడపడుచు విడుదల రజనీకి వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా అవకాశం కల్పించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి అని తెలిపారు. అలాగే దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వనన్ని ఎంపీ ఎమ్మెల్యే స్థానాలు వారికి కేటాయించి వారికి సముచిత స్థానం కల్పించారన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో కోటి రూపాయలు విలువ కలిగిన 15 సెంట్ల స్థలాన్ని ముదిరాజుల కళ్యాణ మండపానికి కేటాయించడమే కాకుండా 25 లక్షలు నిధులు అందిస్తామని మాట ఇచ్చారన్నారు. అలాగే రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో వారికి సుమిచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కమిటీ సభ్యులను నియమించి రాష్ట్రంలో వారి ఆర్థిక స్థితిగతులను అధ్యయం చేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నేత జగన్ మోహన్ రెడ్డి అని చెప్పారు. ఈ సందర్భంగా గాజుల చెన్నయ్య ముదిరాజ్ తో పాటు 50 కుటుంబాల వారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి చలమారెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నె నారాయణ ముదిరాజ్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరుమాముల శ్రీనివాస శర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ లు కామనబోయిన కోటయ్య యాదవ్, బోయ రఘురామిరెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాల బోయిన పాపారావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తాళ్ల కొండలు ముదిరాజ్, రెబ్బలపల్లి సాయి మార్కండేయ ముదిరాజ్, కాసిబోయిన ఆంజనేయులు బొడ్డు నరసింహారావు, బండారు కొండ, చెన్నయ్య, బొమ్మర బోయిన లక్ష్మీనారాయణ, నక్క యుగంధర్, పి లింగయ్య, బి సుధాకర్ రెడ్డి, శీలం మల్లారెడ్డి, బొడ్డు చెంచు రెడ్డి, లింగిరెడ్డి అంకిరెడ్డి, మున్నా మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బూత్ కార్యాలయం ప్రారంభోత్సవం





వినుకొండ, మేజర్‌న్యూస్:బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థులైన జీవీ ఆంజనేయులు మరియు కృష్ణదేవరాయలు గెలుపు కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల కార్యాలయాలు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ ప్రారంభించారు.అందులో భాగంగా మంగళవారం మెయిన్ బజార్లో 25 వ వార్డుకు సంబంధించి బూత్ నెంబర్: 192, 193 ఎన్నికల కార్యాలయాలని లెనిన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించడా నికి శ్రమించాలని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు పట్టణానికి చేస్తానన్న పనులను మనిషి మనిషిని కలిసి వివరించాలని కోరారు.జీవి ఆంజనేయులు, కృష్ణదేవరాయలు ని అత్యధిక మెజార్టీ వచ్చేటట్లుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చందలూరి వెంకట సుబ్బారావు,పట్టణ ఉపాధ్యక్షులు సుధా గణేష్ బాబు,గర్రె అనిల్, గర్రె రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శులు కోట వెంకట సుధాకర్,దేసు లక్ష్మీనారాయణ కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు, కారం శెట్టి రత్నాకర్, పువ్వాడ అరవింద్, సన్నిధి శ్రీను, కొప్పురావూరి కోటేశ్వరరావు, మద్దు అయోధ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసే వారికి గుర్తింపు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ః నియోజక వర్గంలోనీ బత్తినేని శ్రీనివాసరావుని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శిగాను, కుల్లి చిన్నబాబు (బాలరాజు) ని, చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా, మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు నియమిస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ సందర్భంగా వారిని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు, కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు.



## కూరగాయల మార్కెట్ ఆధునికీకరిస్తా

**రైతులు, వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తా**

**ఆరో వార్డు బాబాపేట హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ వాసులకు చదలవాడ హామీ**



నరసరావుపేట మేజర్‌న్యూస్ః రైతులకు,ప్రజలకు ఉపయోగపడేలా టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన రైతు బజార్లు,కూరగాయల మార్కెట్లలో జగన్ రెడ్డి వచ్చాక కనీసం మంచినిరు,మరుగుదొడ్ల సదుపాయం కూడా కల్పించలేక పోయాడని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.నరసరావుపేట పట్టణంలోని ఆరో వార్డు బాబా పేట హెూల్ సెల్ కూరగాయల మార్కెట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మార్కెట్లో కనీస సదుపాయాలు కూడా కల్పించని గోపిరెడ్డి..షాపుల్ని మాత్రం ఆక్రమించుకున్నాడన్నారు.సొంత వారికి షాపులు అమ్ముకున్నాడని,తాగునీరు కూడా ఇవ్వలేని సన్నాసి మనకు ఎమ్మెల్యేగా ఉండడం మన దౌర్భాగ్యం అన్నారు.గెలిచిన తర్వాత మార్కెట్లో సమస్యలన్నీ పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.మార్కెట్లోని వ్యాపారులు,రైతులు కూటమిని గెలపించుకోవాలని చదలవాడ విన్నవించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను బొల్లా పరామర్శ





వినుకొండ మేజర్‌న్యూస్: మండలంలోని వితంరాజు పల్లి గ్రామం నందు అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధం అయిన విషయం తెలుసుకున్న శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు బాధిత కుటుంబాలను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగి నష్టపోయిన వారికి ధైర్యంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని తెలిపారు.రానున్న రోజుల్లో మీకు అండంగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయ కులు బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్య అవసర సామాగ్రిని అందజేశారు.



# నేను మీ డాక్టర్ గారి అమ్మాయిని.. నేను మీ ఆడ బిడ్డని..!



- నేను స్థానికురాలిని, ఈ నియోజకవర్గం ఆడ పడుచుని
- పుట్టిన గడ్డపై మమకారంతో సేవ చేసేందుకు వచ్చాను
- మంచి మనస్సుతో ఆశీర్వదించండి , రుణం తీర్చుకుంటాను
- మే 13 వ తేదీన రెండు బటన్లు నొక్కండి , జూన్ 4 న ఫ్యాన్ గిర్రున తిరగాలి
- ఫిరంగిపురం మండలంలో పెద్దఎత్తున ప్రచారం చేపట్టిన సుచరిత
- మండుటెండలో సైతం ప్రచారం , భారీగా పాల్గొన్న ప్రజలు

**నేను మీ డాక్టర్ గారి అమ్మాయిని , నేను మీ ఆడ బిడ్డని మంచి మనస్సుతో ఆశీర్వదించండి. నేను స్థానికురాలిని , తాడికొండ నియోజకవర్గం ఆడపడుచుని. పుట్టిన గడ్డ పై మమకారంతో సేవ చేసేందుకు వచ్చాను. మే 13 న జరిగే ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయండి. భారీ మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి. జూన్ 4 న గిర్రున తిరిగే ఫ్యాన్ గాలికి ప్రతిపక్ష కూటమి కొట్టుకుపోవాలి అంటూ మంగళవారం ఫిరంగిపురం మండలంలో మేకతోటి సుచరిత ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఏకధాటిగా గ్రామాల్లో పర్యటించారు. మండుటెండలో సైతం సుచరిత ప్రచారానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది.**



గుంటూరు మేజర్ న్యూస్ : మంగళవారం ఫిరంగిపురం మండలంలో మాజీ హోం మంత్రి, తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి మేకతోటి సుచరిత పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఏకధాటిగా సాగిన ఎన్నికల ప్రచారంలో యర్రగుంట్ల పాడు , బేతపూడి, గుండాల పాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. పుష్పగుచ్ఛాలతో, మేళతాళాల తో , డీజే ధ్వనుల మధ్య హారతులు ఇస్తూ గ్రామాల్లోని ప్రజలు సుచరితకు ఘనంగా స్వాగతం పలికారు.వైసీపీ శ్రేణులు దారి పొడవునా పూలు చల్లుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజలను, వైసీపీ శ్రేణులను ఉద్దేశించి మేకతోటి సుచరిత మాట్లాడుతూ మే 13 వ తేదీన ఫ్యాన్ గుర్తు పై రెండు బటన్లు నొక్కి భారీ మెజారిటీతో తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించమని కోరారు.

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లోని వైసీపీ ప్రభుత్వం రావాలని అన్నారు. సంక్షేమ రథ సారధి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి ని చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పై వుందని ప్రజలకు స్పష్టం చేశారు.నేను మీ డాక్టర్ గారి అమ్మాయిననీ , నేను మీ ఆడ బిడ్డననీ మంచి మనస్సుతో ఆశీర్వదించమని ప్రజలను కోరారు. నేను స్థానికురాలిని , తాడికొండ తన సొంత నియోజకవర్గమని అన్నారు. పుట్టిన గడ్డ పై మమకారంతో సేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. జూన్ 4న గిర్రున తిరిగే ఫ్యాన్ గాలికి ప్రతిపక్ష కూటమి కొట్టుకుపోవాలి అంటూ వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఉదయం నుండి రాత్రి వరకు ఏక ధాటిగా గ్రామాల్లో పర్యటించిన సుచరితకు మండుటెండ లో సైతం ప్రజల నుండి భారీ స్పందన లభించింది.

# టిడిపితోనే రజకుల అభివృద్ధి-అక్కినపల్లి బాలయ్య

**రజకులకి అండగా ఉంది టీడీపినే - టిడిపి మేనిఫెస్టో ప్రతి ఒక్కరి అభివృద్ధి**

**అభివృద్ధి చేసే యరపతినేనిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**రేపు జరగబోయే ఎన్నికలు కాసు అహంకారానికి యరపతినేని అభివృద్ధికి మధ్య పోటీ**





దాచేపల్లి మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రజకుల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య అన్నారు. నారాయణ పురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , 75 సంవత్సరాల స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి ఏ రాజకీయ పార్టీ ఆంధ్ర రాష్ట్రం రజకులకు సీటు కేటాయించలేదని , మొట్ట మొదటిసారి టిడిపి పార్టీ నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రజక కుటుంబానికి చెందిన పిడుగురాళ్ల మాధవికి సీటు కేటాయించడం రజకుల ఆత్మగౌరవానికి నిదర్శనం అన్నారు.సిటు ఇవ్వడమే కాకుండా ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో నిర్వహించగా మాధవి గెలుపు కోసం మే ఒకటవ తేదీన గుంటూరులో రోడ్డు షో నిర్వహించబోతున్నారని దానికి రజకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రజకులను మోసం చేసిందని, ఎన్నికలలో ఓట్లు వేయించుకొని రజకులను విస్మరించిందని, వారికి మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు రజకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే టీటీడి దేవాలయంలో రజకులకు చోటు కల్పించి... తగిన ప్రాధాన్యం ఇస్తుందని, రజకులని ఎస్సీ జాబితాలో చేర్చే అవకాశం కూడా ఉందని, తెలుగుదేశం పార్టీలో సుమారు 500 మంది రజకులకు వివిధ పోస్టులు కల్పించినట్లు గుర్తు చేశారు. గురజాల నియోజకవర్గంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా రజక పేద కుటుంబలను యరపతినేని శ్రీనివాసరావు ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పల్లెగుంత గ్రామంలో మాకు సచివాలయం ఎందుకు రాలేదని కాసు మహేష్ రెడ్డిని ప్రజలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక అహంకారంతో వారిపై ఊగిపోయిన మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా పనికిరారని..... అధికారంలో ఉన్న...ఎమ్మెల్యేగా లేకపోయినా పేదలకు ఎల్లప్పుడూ సహాయం చేసే యరపతినేని శ్రీనివాసరావును గురజాల నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి... మంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని... కూటమి విజయం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి తల మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రజక సారికత కమిటీ సభ్యులు గరికపాటి శివప్రసాద్ , పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పాదర్థి రాజేశ్వరి , గరికపాటి పకీరయ్య , కోయ రాజుల లక్ష్మయ్య , గరికపాటి సూరి , కందారపు శ్రీను ,మాచర్ల శ్రీను , బోయ పుల్లారావు ,మక్కిన అమరకృష్ణ , గరికపాటి ఆంజనేయులు ,మునపాకుల సురేష్ , మక్కెన శ్రీనివాసరావు , కోయ పుల్లారావు ,బండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మద్యం తరలిస్తున్న ఇరువురు అరెస్ట్

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: అక్రమంగా మినీ లారీలో తెలంగాణ మద్యం తరలిస్తున్న ఇరువురు వ్యక్తులను సెబ్ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టు వివరాలు సెబ్ ఏ ఎస్ పి వెంకటేశ్వరరావు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాటల్లో... సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సెబ్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు పోలేరమ గుడి వద్ద సిబ్బంది వేచి ఉన్నారు. అదే సమయంలో అటుగా వస్తున్న అశోక్ లైలాండ్ మినీ లారీ ని అధికారులు తనిఖీ చేశారు. టమాట ప్లాస్టిక్ ట్రేస్ కింద తెలంగాణ మద్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 133 అట్ట పెట్టెలో 6376 క్వార్టర్ సీసాలో ఉన్నట్లు గుర్తించాం. వాటి విలువ సుమారు రూ.8,03,376 లు గా ఉంటుందని ఏ ఎస్ పి తెలిపారు. మద్యం రవాణా చేస్తున్న వాహనం డ్రైవర్ పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన గోసుల శ్రీను, వాహనం ఓనర్ గుంటూరు నగరాలు సరస్వతి కాలనీకి చెందిన పాలెం రామ్మోహన్ రావు లను అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి మద్యం సీసాలు తెప్పించిన గుంటూరు జిల్లా తాళ్లూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన పెనుమాక పూర్ణచంద్రరావు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన హనుమంతరావు, తెలంగాణ ఎస్సార్ వైన్స్ లైసెన్స్ దారుడు తో కలిపి ముగ్గురుని అరెస్ట్ చేయాల్సి ఉందని ఏఎస్పి వెంకటేశ్వర రావు వివరించారు. మినీ అశోక్ లైలాండ్ ను సీజ్ చేశామన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన ఈ.ఏస్ ఎల్ రంగారెడ్డి, ఏ ఈ ఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రత్తిపాడు ఇన్ ఛార్జ్ ఎస్.హెచ్.ఓ సిహెచ్ మాధవి, సెబ్ గుంటూరు -1,2 సిఐలు విజయకుమార్, లత, ఎస్.ఐలు టీ తులసి, రహమాన్ లను జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడీ, సెబ్ ఏఎస్పీ వెంకటేశ్వరరావు లు అభినందించారు.

